కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 358 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం ఏప్రిల్ 06, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## ఏఐ ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ కంటే ప్రమాదం...

- ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు
- హెచ్‌సీయూ భూములు లాక్కున్నట్లుగా కృత్రిమంగా వివాదం
- సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సోషల్ మీడియా ఫేక్ ప్రచారంపై విచారణకు ఆదేశం
- పాల్గొన్న రాష్ట్ర మంత్రులు, అధికారులు

**హైదరాబాద్,05(తెలుగు - వెలుగు):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్‌వర్క్ ద్వారా కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, పీసీసీఎఫ్ ఆర్ఎం. డోబ్రియల్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్‌ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. వివరాలు 2లో



## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

- మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనురకుమార డిసనాయక

## చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

- బిఆర్ఎస్‌కు ఉన్న కమిట్‌మెంట్ మరే పార్టీకి లేదు
- ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగా నిలిపాం
- రజతోత్సవ సభపై నేతలో చర్చలో కెసిఆర్



**గజ్వెల్,05(తెలుగు - వెలుగు):** తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాథంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పంథాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన వివరాలు 2లో

## వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

- కాథలిక్ చర్చిల ఆస్తిపై ఆర్ఎస్ఎస్ కన్ను
- సమిష్టి ఎదుర్కోవాల్సిందే : రాహుల్ ట్వీట్



**న్యూఢిల్లీ,05(తెలుగు - వెలుగు):** వక్ఫ్ బిల్లు తరవాత ఇప్పుడుప్రభుత్వం దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్తవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ వెల్లడించిందని అన్నారు. వివరాలు 2లో



## రామానాయుడు స్టూడియోస్‌కు నోటీసులు

- వివరణ తరవాత ప్రత్యక్ష చర్యలు

## ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన వ్యాన్

- ఐదుగురు మృతి.. పలువురికి గాయాలు




**బెంగళూరు, 05(తెలుగు - వెలుగు):** కర్ణాటక రాష్ట్రం కలబురగి జిల్లాలో ఆగి ఉన్న ట్రక్కును ఓ వ్యాను బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది గాయాలపాలయ్యారు. కలబురగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో జిల్లాలోని వివరాలు 2లో

## బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళి



**హైదరాబాద్, ఏప్రిల్ 05(తెలుగు - వెలుగు):** మాజీ ఉప ప్రధాన మంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని సిఎం రేవంత్ తదితరులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. బషీర్ బాగ్ లోని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీలు వి .హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు కూడా నివాళి అర్పించారు.

## అభివృద్ధిని అకాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

- ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కోడతాం
- ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, 05(తెలుగు - వెలుగు):** తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యా బలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోం దన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నా యని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా వివరాలు 2లో

## పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు నేర్పించాలి...

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్,05(తెలుగు - వెలుగు):** పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను నేర్పించాలని, అప్పుడే సమాజాన్ని అర్థం చేసుకునే మంచి నాయకులు తయారవుతారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం సన్ సిటీలోని 'గ్లెన్డేల్ అకాడమీ'లో నిర్వహించిన 'లీడర్ షిప్ డే-25'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కేవలం మార్కులు మాత్రమే జీవితం కాదని, తమకు ఆసక్తి ఉన్న రంగంలో ప్రతిభ చూపేలా వివరాలు 2లో

## హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ క్షీణిస్తోంది:కెటిఆర్



**హైదరాబాద్,05(తెలుగు - వెలుగు):** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ క్షీణిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. జనవరి - మార్చి త్రైమాసికంలో ఇప్పటి వరకు నమోదైన లావాదేవీల ఆధారంగా రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ 'కొలియర్స్' నివేదికపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త ఐటీ పార్కులను ప్లాన్ చేయడానికి ముందు తొలి త్రైమాసికంలో వివరాలు 2లో

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# రామానాయుడు స్టూడియోస్‌కు నోటీసులు

**- వివరణ తరవాత ప్రత్యక్ష చర్యలు**



**విశాఖ,ఏప్రిల్ 05(తెలుగు - వెలుగు):** విశాఖపట్నంలోని రామానా యు డు స్టూడియోకు నోటీసులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెండు వారాల సమయం ఇస్తామని, వారి వివరణ తర్వాత చర్య లు ఉంటాయని అన్నారు. రామానాయుడు స్టూడియోకు చిత్ర నిర్మాణ పరిశ్రమ, స్టూడియో నిర్మాణం కోసం ప్రభుత్వం 34 ఎకరాలకు పైగా భూమిని కేటాయించింది.15.17 ఎకరాలు హౌసింగ్ లేఅవుట్ కోసం మార్పు చేయాలని స్టూడి యో యాజ మాన్యం కోరింది. అది నిబంధనల కు విరుద్ధమని.. నోటీ-సులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిం చిందని కలెక్టర్ వివ రించారు. రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపె ట్టిన 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయి ంచింది. నిర్దేశిరచిన ప్రయోజనం కోసం ఇచ్చిన భూమిని అప్ర యోజనం కోసం వినియోగిస్తే రద్దు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోదియా ఉత్తర్వులు జారీ చేశారు. సిసోదియా ఆదేశాల మేరకు కలెక్టర్ నోటీసులు జారీ చేసేందుకు సిద్ధమయ్యారు.

## ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన వ్యాన్

(మొదటి పేజీ తరువాయి)

నెలోగి క్రాస్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 10 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న కలబురగి పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కలబురగి ఆసుపత్రికి తరలించారు. మృతులను బాగల్‌కోట్ జిల్లా వాసులుగా గుర్తించారు. ఈ ఘటనపై నెలోగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు కలబురగి పోలీసులు తెలిపారు.


## పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు నేర్పించాలి...

(మొదటి పేజీ తరువాయి)

చిన్నారులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కోరారు. ప్రతి చిన్నారిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని, ఇతరులతో పోల్చి వారిపై ఒత్తిడి తేవొద్దన్నారు. అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకొనివిద్యార్థి దశలోనే గొప్ప లక్ష్యాన్ని ఎంచుకొని, దాన్ని సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి రోజు కొత్త అంశాలను నేర్చుకునేందుకు ప్రయత్నించాలన్నారు. టెక్నాలజీ రోజు రోజుకీ కొత్త పుంతలు తరుణంలో వినూత్నంగా ఆలోచించాలన్నారు. అన్ని రంగాల్లో మెరుగ్గా రాణించేలా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను తీర్చి దిద్దుతామన్నారు. కార్యక్రమంలో జీఎస్ జీ డిప్యూటీ కంట్రీ డైరెక్టర్ అవ్నీష్ సింగ్, గ్లెన్డేల్ గ్రూప్స్ డైరెక్టర్ మీనూ సలూజా, లైఫ్ కోచ్ అండ్ మెంటార్ డా.కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మిస్సింగ్

**హైదరాబాద్,ఏప్రిల్ 05(తెలుగు - వెలుగు):** సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తులు అదృశ్యమయ్యారు. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. న్యూ బోయిన్‌పల్లి ఏడుగుళ్ల సమీపంలో నివాసం ఉండే మహేశ్, ఉమా దంపతులుగా తెలుస్తోంది. వారి ముగ్గురు పిల్లలతోపాటు సంధ్యా అనే మరో కుటుంబ సభ్యురాలు కూడా కనిపించకుండా పోయారు. స్థానిక నీటి సరఫరా కేంద్రంలో ఆపరేటర్‌గా మహేష్ పనిచేస్తున్నాడు. గురువారం మహేష్ ఇంటికి సంధ్యా వెళ్లింది. సంధ్యాతో పాటు అదే రోజు బయటకు వెళ్లి మహేష్, భార్య పిల్లలు తిరిగిరాలేదు. ఇంటి యజమాని సమాచారంతో పోలీసులకు మహేష్ బావ భిక్షపతి ఫిర్యాదు చేశాడు. భిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆరుగురు ఆటో బుక్ చేసుకుని బోయిన్‌పల్లి నుంచి ఎంజీబీఎస్ స్టేషన్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి ఎటు వెళ్లారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆరుగురి ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పోలీసులు విచారణ చేస్తున్నారు. వీరి మిస్సింగ్ సికింద్రాబాద్‌లో మిస్టరీగా మారింది.




# ఏఐ ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ కంటే ప్రమాదం...

(మొదటి పేజీ తరువాయి)

సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. కంచె గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీతో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ భవనాలను నిర్మించారు. వాటిని నిర్మించే సందర్భాల్లో ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని అంశంపై సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సమావేశంలో వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా రండన్ లాంటి వారందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారన్న చర్చ సమావేశంలో జరిగింది. ఈ భూములపై మొట్టమొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ ఝా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు వివరించారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందన్న అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. ఇదే తరహాలో ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే పెను ప్రమాదముంటుందని చర్చ జరిగింది. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను గుర్తించడానికి అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

**● మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనురకుమార డిసనాయక**



**న్యూఢిల్లీ,05(తెలుగు - వెలుగు):** శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

# వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

(మొదటి పేజీ తరువాయి)

వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.

# అభివృద్ధిని అకాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

(మొదటి పేజీ తరువాయి)

ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నా యన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వా మ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరింపించిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విభేధాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ క్షీణిస్తోంది:కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో ఆఫీస్ లీజింగ్‌లో 41 శాతం క్షీణతను పరిష్కరించాలని సూచించారు. ఈ తిరోగమణం దేశవ్యాప్తంగా జరుగుతున్నదని కాదని పేర్కొన్నారు. బెంగళూరు, చెన్నై, ఢిల్లీ -ఎన్‌సిఆర్, ముంబయి,పూణే వంటి నగరాలు గణనీయమైన వృద్ధిని సాధిస్తుంటే హైదరాబాద్ మాత్రం తిరోగమనంలో ఉందని విమర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉండేది అని, ఇప్పుడు క్షీణించడంపై ప్రభుత్వం తన పనితీరు పట్ల ఆత్మపరిశీలన చేసుకుని దిద్దుబాటు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విధానాలను పునః పరిశీలన చేసుకోవాలని ఈ విషయంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు. విధ్వంసం విధ్వంసాన్నే సృష్టిస్తుందని, బుల్డోజర్లు ఉద్యోగాలు తీసుకురాలేవు అని, ఆ పనిని ప్రభుత్వ పాలసీలు చేస్తాయని తెలిపారు. కోలుకోలేని నష్టం రాకముందే ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించాలని కోరారు.

# చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

(మొదటి పేజీ తరువాయి)

సన్నాహక సమావే శం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటె నెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు-గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు. యంత్రాంగంపై పట్టు- సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చి-÷-టటె-ం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్, హను మంతు నాయుడు, గట్టు- యాదవ్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ నుంచి ఎమ్మెల్యే జీ జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డితో పాటు- మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆశన్నగారి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు వంశీధర్ రావు హాజరయ్యారు.

# 15 నుంచి సిఎం రేవంత్ జపాన్ పర్యటన

**హైదరాబాద్, ఏప్రిల్ 05(తెలుగు - వెలుగు):** రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరారయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు.

**దాదాపు ఎనిమిది రోజుల పాటు..** దాదాపు ఎనిమిది రోజుల పాటు సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో-2025'లో సిఎం రేవంత్ టీమ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబ డుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే.

**జూన్ లేదా జూలైలో అమెరికాకు సిఎం రేవంత్...** జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరి కాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.





ఈరోజు గుమ్మడిదల మండల JAC ఆధ్వర్యంలో వీరన్న గూడెం గ్రామపంచాయతీ రైతులు మరియు అఖిలపక్షం నాయకులు ఈరోజు 60.వ రోజు ప్యారా నగర్ డంపు యార్డ్ కి వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది... అడవులను రక్షిద్దాం జీవరాశులను కాపాడుదాం. పచ్చని పంట పొలాలను రక్షిద్దాం రైతులను కాపాడుకుందాం

# గోవర్ధన్ రెడ్డిని కలిసిన జంగంపేట నూతన దేవాలయ కమిటీ సభ్యులు



**జిన్నారం:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని జంగంపేట గ్రామంలో ఉన్న శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీకి ఇటీవల ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఇందులో శేరికారి వెంకట్ రెడ్డి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆయన నేతృత్వంలో నూతన కమిటీ సభ్యులు శనివారం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని సీజీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి.. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు.” నూతన కమిటి హయంలో ఉన్న దేవాలయాలన్నీ అభివృద్ధి చెందేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఈరోజు కానుకుంట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గారి చేతుల మీదుగా బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధుడు గారి 117వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది కార్యక్రమంలో కానుకుంట గ్రామ ప్రజలందరూ పాల్గొని దిగ్విజయం చేయడం జరిగింది

# రిక్షా పుల్లర్స్ కాలనీ వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...

**- వేడుకలకు హాజరైన జగదీశ్వర్ గౌడ్ గొట్టేముక్కుల వెంకటేశ్వరరావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:**భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్బంగా కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ చౌరస్తా లో బాబు జగ్జీవన్ గారి విగ్రహానికి కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొట్టమొక్కుల వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజక వర్గం లోని వివేకానంద నగర్ కాలనీ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ లో శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ తో గొట్టిముక్కల కలిసి జాగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.



**ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తిని రాత్రి అందాజా 2 గంటల సమయంలో యమ్మీ హొటల్ బైపాస్ ముందు గుర్తు తెలియని వాహనం ఢీకొనడం వలన చనిపోవడం జరిగినది. కావున ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినచో షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి తెలపగలరు.లేదా ఈ క్రింది నెంబర్లకు తెలుపగలరు. 8712567017- రాజేశ్వర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, షాద్ నగర్ పిఎస్. 8712663329**

# ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**● షాద్ నగర్ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం తీర్మానం**

**● ఆర్.ఎం.పి, పిఎంపీ వైద్యుల ఎమర్జెన్సీ మీటింగ్**








**షాద్ నగర్:** ఇకపై ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఏ ఒక్కరు దానిని అతిక్రమించకుండా ధన్వంతరి సంఘానికి చెడ్డ పేరు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందంటూ.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శనివారం ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు జి. రాజు ఆధ్వర్యంలో జరిగిన అత్యవసర సమావేశానికి పలువురు ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో ప్రధానంగా కొన్ని విషయాలపై చర్చ జరిపినట్లు వారు తెలిపారు. క్లినిక్ పేర్లను వాడరాదని వాటిని వెంటనే తొలగించాలని సూచించారు. అదేవిధంగా బోర్డులపై పేరుకు ముందు డాక్టర్ అనే పదాన్ని వెంటనే తీసివేయాలని అలాంటి పేర్లు పెట్టకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అత్యవసర వైద్యం, మందులు ఇవ్వరాదని ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సూచించిన మేరకు నిబంధనలకు లోబడి ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. కొందరి అత్యుత్సాహంతో ఇలాంటి విపత్తులు ఏర్పడుతున్నాయని ఒకరి కోసం అందరూ ఇబ్బందుల పాలు అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ సమావేశంలో కొందరు ప్రస్తావనకు తెచ్చారు. షాద్ నగర్ పట్టణంలో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జరుపుతున్న దాడుల సందర్భంగా ఈ ఎమర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. అధికారుల ఆకస్మిక దాడులను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు సంఘం తీర్మానించిన విధంగా లోబడి వైద్యం అందించాలని ప్రాథమిక వైద్యం తప్ప ఇతర వైద్యాలు చేయకూడదన్న నిర్ణయానికి వచ్చారు. ఎవరో ఒకరిద్దరు తప్పులు చేయడం వల్ల గ్రామీణ వైద్యుల వృత్తికి ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు ఈ సమావేశంలో గుర్తించారు. విభజనలకు లోబడి ఇకపై ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ధన్వంతరి గ్రామీణ వైద్య సంఘం అధ్యక్షుడు రాజు, చైర్మన్లు నెహ్రూ నాయక్, అంజయ్య గౌడ్, కార్యనిర్వహణ అధ్యక్షుడు మహేష్, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు వెంకటేష్ రవికుమార్ యాదవ్, తిరుపతి యాదవ్, రఘుపతి నాయక్, రాంపుల్లయ్య, ఆచారి, రాజ్ కుమార్, పద్మనాభం, గణేష్, రంగనాథం, జనార్ధన్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# “మే”లో మూలారెడ్డి కళా పరిషత్ జాతీయ స్థాయి నాటిక పోటీలు





**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం రామవరం నల్లమిల్లి మూలారెడ్డి కళాపరిషత్ 29 వ జాతీయస్థాయి నాటికల పోటీలు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిర్వహణలో వచ్చే నెల 21,22,23,24 తేదీల్లో జరగనున్నాయి.పోటీలకు ఎంపికైన నాటికలను కళా పరిషత్ ప్రకటించింది. మే 21న శ్రీ సాయి ఆర్ట్స్ “జనరల్ బోగీలు” (కొలకలూరు), కుప్రపాడు ఉషోదయ కళానికేతన్ వారి “కిడ్నాప్” 22 వ తేదీన చైతన్య కళాభారతి “చీకటి పువ్వు”(కరీంనగర్), చైతన్య కళా స్రవంతి (అ) సత్యం(విశాఖపట్నం), అమృత లహరి ఆర్ట్ థియేటర్స్ నాన్న నేనోచ్చేస్తా(గుంటూరు) వారి నాటిక ప్రదర్శింపబడనున్నట్లు ప్రకటించారు.23 న తాడేపల్లి కి చెందిన అరవింద ఆర్ట్స్ “విడాకులు కావాలి”బొరివంకకు చెందిన శర్వాణి వారి”కొత్త పరిమళం”విశాఖపట్నంకు చెందిన తెలుగు కళా సమితి వారి “నిశ్శబ్దమా నీ ఖరీదెంత”నాటికలు,24 వ తేదీన గుంటూరుకు చెందిన అమరావతి ఆర్ట్స్ వారి “చిగురు మేఘం “నాటిక ప్రదర్శింపబడనున్నట్లు పరిషత్ ప్రకటించింది.

# పచ్చని అడవిని నాశనం చెయ్యొద్దు: ప్రభుత్వం అధికారులు స్పందించాలి

**గుమ్మడిదల:** నల్లవల్లి ప్యారానగర్ డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా గుమ్మడిదల మండల కేంద్రంలో రిలే నిరాహారదీక్ష 60 వ రోజుకు చేరుకున్నదిరిలే నిరాహార దీక్షలో వీరన్న గూడెం గ్రామ రైతులు పాల్గొన్నారుఈ నిరాహార దీక్షలో జేఎసి సభ్యులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సురభి నాగేందర్ గౌడ్, నరసింహారెడ్డి,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, దోమదుగు బాల్రెడ్డి, పొన్నబోయిన వేణు, మద్దుల బాల్ రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి, శంకర్ యాదవ్,ఉదయ్ కుమార్, సంజీవరెడ్డి,లక్ష్మీనారాయణ,మంద భాస్కర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, అశోక్ గౌడ్, భాస్కర్ గౌడ్, జె. బాల్ రెడ్డి, చంద్ర రెడ్డి,బిక్షపతిరెడ్డి, యాదగిరి,చక్రపాణి, ఆయుబ్,నర్సింలు పాల్గొన్నారు.60వ రోజు రిలే నిరాహార దీక్షలో వీరన్నగూడెం రైతులు గాదిఆనంద్ పి.వెంకటేశం పి.రాజు పి.సత్యనారాయణ పి.విజయ్ పి. బిక్షపతి పి.గిరి జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...



**పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో పటాన్చెరు పట్నం నందు బాబు జగన్ జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెదక్ కరీంనగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజి రెడ్డి గారు మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి గారు విచ్చేసి వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టబద్దులు ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ భారత ప్రభుత్వంలో కార్మిక మంత్రి, కమ్యూనికేషన్ల మంత్రి మరియు రక్షణ మంత్రితో సహా ముఖ్యమైన పదవులను నిర్వహించారు. భారతదేశ విధానాలు మరియు పాలనను రూపొందించడంలో ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషించిచారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరు రాజశేఖర్ రెడ్డి కన్వీనర్ శ్రీనివాస గుప్తా పట్టణ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి వర్మ ప్రసాద్ జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**● రేపు ఉదయం 10:30 గంటలకు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం**

**● మహిళా భక్తులకు చీరల పంపిణీ ● శ్రీ సీతారామ కళ్యాణానికి ఎల్ కుమార్ గౌడ్ 11,000, తిరుమణి శంకర్ గౌడ్ 5116, పురుషోత్తం రెడ్డి 5000, సుప్ప కృష్ణయ్య 3,339 రూపాయల విరాళం**

**● దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం**







**షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 70 మంది మహిళా భక్తులకు చీరలను పంపిణీ చేశారు. శ్రీరామనవమి వేడుకలకు దాతలు, భక్తులు సహకరించాలని కోరారు. శ్రీ సీతారామ కళ్యాణానికి తమ వంతుగా ఎల్ కుమార్ గౌడ్ 11,000, తిరుమణి శంకర్ గౌడ్ 5116, పురుషోత్తం రెడ్డి 5000, సుప్ప కృష్ణయ్య 3,339, రఘునందన్ రెడ్డి 2216 రూపాయల విరాళం తో పాటు పలువురు భక్తులు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతలకు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సీతారాముల కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొలిమామిడి శ్రీశైలం గౌడ్, అన్నారం రఘు గౌడ్, జి.వసంతరావు, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, సుప్ప కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, కావలి కృష్ణయ్య, వెంకటేష్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, లింగమయ్య, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన జిబిఆర్ విద్యార్థులు



**తెలుగు - వెలుగు , తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి జిబిఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరిగిన దివిస్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపస్ డ్రైవ్ కు వివిధ కేటగిరీలకు చెందిన విద్యార్థులు 70 మంది హాజరు అయినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పీ అబ్బాయి రెడ్డి చెప్పారు.మహిళలు ఏడుగురు, పురుషులు 30 మంది కి ప్రాథమిక సెలక్షన్ ఇవ్వడం జరిగిందని ఆగస్టు నెల నుండి ఉద్యోగంలోనికి తీసుకోవడానికి నియామక ఉత్తర్వులు విద్యార్థులకు మెయిల్ కు పంపడం జరుగుతుందని దివిస్ హెచ్ఆర్ డిపార్ట్మెంట్ కు చెందిన డాక్టర్ బి పూర్ణచంద్రరావు తెలిపారు.ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పిఆర్ ఎల్ స్వామి మాట్లాడుతూ ఇటువంటి క్యాంపస్ ఇంటర్వ్యూలు తమ కళాశాలలో జరగడం ఎంతో ఆనదంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కే రామకృష్ణ ,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆనందరావు, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**- పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్‌ని ఆహ్వానించిన ఊట్ల సీతారామచంద్రస్వామి ఉత్సవ కమిటీ**

**జిన్నారం:** జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ గారి తనయుడు చందు ముదిరాజు గారిని ఆహ్వానించడం జరిగింది. శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ కమిటీ నాయకులు జింకల శివరాజ్ మంగలి యాదగిరి, పూజారి రాజు జింకల రవీందర్ సుంకరబోయిన మహేష్ బుషుగారి బిక్షపతి జింకల మధు సుంకర బోయిన శ్రీకాంత్ చాకలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...

**నివాళులర్పించిన టిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పి జె ఆర్ చౌక్ లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సాయి గౌడ్, రాము, రాజు, శ్రీనివాస్, అరవింద్, ఖాజా, అనిల్, శేఖర్, శంకర్ గౌడ్, లక్ష్మి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# సంతోషంగా ధాన్యం అమ్ముకునే వెసులుబాటు: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** రైతుల ఆనందంగా, సంతోషంగా ధాన్యం అమ్ముకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని రైతులు ఎటువంటి ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అనపర్తి మండలం కుతుకులూరు లో రైతు సేవా కేంద్ర వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లు హేమ తులసి,నల్లమిల్లి సుబ్బారెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్, ఇంకా పలువురు అధికారులు, ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి

**- విగ్రహానికి పూలమాల వేసిన నివాళు లర్పించిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్**

**రంగారెడ్డి, ఎల్బీనగర్, ఏప్రిల్ 05:** స్వాతంత్ర సమర యోధులు భారత మాజీ ఉపప్రధాని,దళితఆశాజ్యోతి, సమత వాది డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డా.ఆలేటి శ్రీనివాస్ గౌడ్( పవన్ సాయి హాస్పిటల్స్) అధినేత మాట్లాడుతూ ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. జయంతి ఉత్సవాల కమిటీ, యంఆర్పిఎస్ నాయకులు దళిత సంఘాల నాయకులు , ప్రజా సంఘాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...

**● నివాళులర్పించిన సీనియర్ నాయకులు చంద్రకాంతరావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో రిక్షా పుల్లర్స్ కాలనీ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద శనివారం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రకాంతరావు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డీ, హరినాథ్, లింగయ్య, భాస్కర్, లక్ష్మి నర్సయ్య కచ్చిగల్ల రమేష్, చిరుమర్తి రాజు, చంద్రమోహన్ సాగర్, సురేష్, దుర్గ రావు,యాదగిరి, నాగరాజు, రాజు, రవీందర్,కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమర యోధుడు బాబు జగ్జీవన్ రాం: మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షాపుల్లర్స్ కాలనీలో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ రంగారావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగారావు మాట్లాడుతూ జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త రాజకీయవేత్త అని బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చి అతను బాబూజీగా ప్రసిద్ధుడయ్యాడని భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారనీ కొనియాడారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడనీ ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడనీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డివిజన్లోని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, బాబు, యశ్వంత్, ప్రవీణ్, విక్రం, బాబు, మురళి, రాజేందర్, రామచందర్, బాబురావు, సోమయ్య, కె.వి. రావు, జై, కిరణ్, వెంకట్, రాములు, రాజు, రవీందర్, హరీష్, వినయ్, నవీన్, రవి, వెంకటేష్, మురళి, శానప్ప, మోహన్ చారి, రామ్మూర్తి, మాధవి రెడ్డి, శైలజ, అనురాధ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్: కాంగ్రెస్ నేత ఎం. యుగంధర్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మాదిగ జాతి ముద్దు బిడ్డ, మాదిగల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన అడుగుజాడల్లో మాదిగలు నడవాల్సిన అవసరం ఉందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. మాదిగల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈనేపథ్యంలోనే ఎస్సి వర్గీకరణను చేపట్టిందని అన్నారు. శనివారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా లో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్, ఎస్సి అభివృధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి అధికారిక వేడుకలకు విచేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మల్లిగారి లక్ష్మయ్య, బందీగా బాల నర్సింహా, నల్లాల రమేష్,కుక్కల రమేష్, ప్రసన్న కుమార్, జిల్లా ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్,గజానంద్ శేఖర్, జల్లా శివ, మాదరి శ్రీనివాస్, రిషి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీలోని ఎస్ ఎస్ ఆర్ క్యాంపు కార్యాలయంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని ఇండో పాక్ యుద్ధంలో ఆయన భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, మేకల మేకల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర కుమార్, దేవ సహాయం, రేష్మ, సరోజ, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**● శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్ గాంధీ ఇతర నాయకులు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్లోని రామకృష్ణ వీధి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పి ఏ సి చైర్మన్ అరికెపూడి గాంధీ హాజరై శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్ చంద్రకాంత్, సంజీవరెడ్డి కార్పొరేటర్ రోజా దేవి, గొట్టిముక్కల భాస్కరరావు, గొట్టిముక్కుల పాండురంగారావు, గొట్టిముక్కుల దేశాలు, ఆర్ కార్తీక్ రావు, కురుమూర్తి స్వామి, మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు రామచంద్ర రావు, జి నర్సింగరావు, డాక్టర్ వంశీ, తాండవ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భగవాన్, శ్రీధర్, సూర్యనారాయణ, సుధాకర్, జి ప్రసాద్, వెంకట్ రాజ్, పురుషోత్తం, కిషోర్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మూర్తి గ్రానైట్ సూర్యనారాయణ, కిషోర్, కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పురందర్ రెడ్డి మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన మహిళ సోదరీమణులకు, మిత్రులకు, పత్రిక సోదరులకు పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలో చిరస్మరణీయం: ఎమ్మెల్యే కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బాబు జగ్జీవన్ రామ్ సేవలో చిరస్మరణీయ మనీ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని బాలానగర్ నరసాపూర్ క్రాస్ రోడ్ లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా యం.ఎల్.ఎ మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియచెప్పే బాధ్యత మనందరికీ ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, ముద్దం నరసింహ యాదవ్, మందాడి శ్రీనివాస్ రావు, నియోజక వర్గం నాయకులు, దళిత సంఘము సభ్యులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప దార్శనికుడు: పీఏసీ చైర్మన్ గాంధీ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** స్వాతంత్ర్య సమరయోధుడిగా,సంఘసంస్కర్తగా,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ధార్శనికుడిగా పేరుపొందారని పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ కాలనీలో ఆరెకపూడి గాంధీ నివాసంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో అరికెపూడి గాంధీ కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలు, దేశము కోసం పడిన తపన ఎంతో మందికి స్ఫూర్తి దాయకం అని, ఆత్మ విశ్వాసమే ఆయుధంగా దళితుల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల కోసం నిత్యం పాటుపడిన మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు,అభిమానులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన





**తెలుగు వెలుగు..(ఏర్గట్ల:** మండల కేంద్రంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన జరగడం చాలా సంతోషాన్ని ఇచ్చింది..ఛత్రపతి మహరాజ్ విగ్రహ ప్రతిష్టపణ విషయంలో నేను పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతున్నాను..నిన్న శుక్రవారం ఏర్గట్ల జరిగిన ప్రతిష్టపణ లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. విగ్రహ ప్రతిష్టాపన విషయంలో కొందరు నాపై రాజకీయంగా ఆధారాలు లేని నిందలు వేయడం జరిగింది.నాపై నిందలు వేసి రాజకీయంగా ఎదగాలని అనుకుంటున్నారు.శ్రీ ఆంజనేయస్వామి సాక్షిగా నేను ఎటువంటి తప్పు చేయలేనని గ్రామ ప్రజలకు తెలియజేస్తున్నాను ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్న వారి విజ్ఞతకు వదిలిపెడుతున్న. నేను శివాజీ విగ్రహం గ్రామములో కావాలని నేను చేసిన ప్రయత్నం యూత్ సభ్యులకు, గ్రామాభివృద్ధి కమిటీకి తెల్సు శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టపణ పర్మిషన్ కొరకు అప్పుడు కృషి చేసిన ఇప్పుడు కూడా కృషి చేస్తాను సహకరిస్తానని గ్రామ ప్రజలకు యువజన సంఘాలకు తెలియజేస్తున్నాను. మీ.. శివన్నోల్ల శివకుమార్, ఏర్గట్ల జై భవాని - జై ఛత్రపతి శివాజీ మహారాజ్

# ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే మధ్య మాటల యుద్ధం

**• హీటెక్కిస్తున్న "అనపర్తి" రాజకీయం**





**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (స్పెషల్ న్యూస్, అనపర్తి):** ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలతో అనపర్తి నియోజకవర్గం మరోసారి వార్తల్లోకి ఎక్కుతుంది. వైసిపి అధికారం కోల్పోయి కూటమి అధికారంలోకి వచ్చిన 9 నెలల నుండే ఇరు పార్టీల నేతల మధ్య అగ్గిరాజుకుంటుంది. దాదాపు ఎనిమిది నెలలపాటు సాఫీగా సాగినప్పటికీ ఇప్పుడిప్పుడే ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య మాటల యుద్ధం మొదలైంది. మధ్య మధ్యలో ద్వితీయ శ్రేణి నాయకులు మాట్లడినప్పటకీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే పరస్పరం విమర్శించుకోవడంతో నియోజకవర్గ ప్రజలందరి దృష్టి ఇద్దరి పైనే ఉందని నిర్ద్వంద్వంగా చెప్పవచ్చు. గతంలో ప్రతిపక్ష పాత్ర పోషించిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇప్పుడు ఎమ్మెల్యే కాగా అప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఇప్పుడు అనపర్తి నియోజకవర్గంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిన్న మొన్నటి వరకు మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కొద్ది నెమ్మదిగా ఉన్నారనే ప్రచారం జోరుగా సాగగా ఇప్పుడిప్పుడే కూటమి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పై విమర్శల జోరు నేపథ్యంలో "అనపర్తి" నియోజకవర్గం మరోసారి హాట్ టాపిక్ గా మారుతోంది. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత తనదైనశైలిలో రాజకీయం నడుపుతూ స్థానిక సంస్థల ఎన్నికలు నాటికి ఇంకా బలంగా పుంజుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారనే వార్తలు నియోజకవర్గంలో చక్కర్లు కొడుతున్నాయి. దీనిలో భాగమే బిక్కవోలు ఎంపిపి అధ్యక్ష పదవి వైసిపి నుండి బిజెపిలో చేరిన తేతలి సుమకు కట్టబెట్టి తన సత్తా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చూపించారని జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే ఎంపిపి అధ్యక్ష పదవి వైసిపి కోల్పోవడంతో రగిలిపోతున్న నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఎంగిలి మెతుకులకు ఆశపడి వైసిపి ఎంపీటీసీలను భయపెట్టి, ప్రలోభ పెట్టడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే సత్తి విమర్శించారు. దీనికి ప్రతిగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్పందిస్తూ మూడున్నర ఏళ్ళుగా ఎంపీటీసీలకు ఎటువంటి గౌరవం దక్కకపోవడం వలెనే ఎంపీటీసీలు వైసీపీని వీడి బిజెపిలో చేరడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్యే సత్తి పై వ్యంగ్యంగా పలు విమర్శలు చేశారు. దీంతో రగిలి పోతున్న మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పేకాట, క్రికెట్ బెట్టింగులు, గంజాయి వ్యాపారం సెంట్రలైజేషన్ చేయడమే బిజెపి సిద్ధాంతమా అని ప్రశ్నించారు. యధావిధిగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, శకుని మామంటూ పలు ఆరోపణలు చేయడంతో ఎమ్మెల్యే నల్లమిల్లి, మాజీ ఎమ్మెల్యే సత్తి మధ్య మరింత రగడ సాగుతోంది. మీకే స్క్రిప్ట్ అవసరం నాకు అవసరం లేదని మాజీ ఎమ్మెల్యే మండిపడుతున్నారు. ఒకపక్క ఎండవేడి పెరుగుపోతుంటే మరో పక్క "అనపర్తి" రాజకీయం మరింత వేడెక్కి అందరిలో ఆసక్తి రేపుతోంది.

# బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

**• హనుమకొండలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా • వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**




**హనుమకొండ, ఏప్రిల్ 5:** మహనీయుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాన్ని హనుమకొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ ప్రధానులుగా ఉన్నప్పుడు బాబూ జగ్జీవన్ రామ్ మంత్రి పదవులను నిర్వర్తించారని అన్నారు. ఆనాటి కుల వివక్షపై పోరాటం చేసిన గొప్ప చరిత్ర వారిదని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలు, చేసిన త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ సమాజ నిర్మాణానికి అందించిన సేవలను, త్యాగాలు, పోరాటాల స్ఫూర్తి ని భావితరాలకు అందించినప్పుడే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నెలకొల్పడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు కు స్థల పరిశీలన కోసం కమిటీ కృషి చేయాలన్నారు. కమిటీ నిర్ణయం మేరకు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు త్వరగా చర్యలు తీసుకుంటామన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ మహనీయుల త్యాగాల స్ఫూర్తితోనే తాను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. మహనీయుల త్యాగాలు, వారు అందించిన స్ఫూర్తి గురించి తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ తాను జీవించినంత కాలం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. గొప్ప మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. తన జీవిత కాలంలో ఎవరికీ కూడా తలొగ్గి పనిచేయని గొప్ప వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. తాను ఐపీఎస్ స్థాయికి ఎదగడానికి మహనీయులు కృషి వల్లనేనని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు, యువత మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ.. బాబూ జగ్జీవన్ రామ్ ఒక చిన్న కుటుంబం నుండి దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వపరంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక పరిజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించే విధంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నైపుణ్యాలు పెంపొందించే విధంగా నైపుణ్య శిక్షణభివృద్ధి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, జిల్లాలోని పరకాల నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎస్ బి ఐ అర్సెటీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉందని, అదేవిధంగా స్టెప్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, టాస్క్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉందన్నారు. దీంతో పాటు ఇప్పుడు మరొక టాస్క్ అనేది కూడా ఎస్టాబ్లిష్ చేసుకుంటున్నా మని అన్నారు. వీటి ద్వారా చాలా జాబ్స్ కోసం కావాల్సిన స్కిల్స్ డెవలప్ చేసేలా అన్నీ కూడా మనం ప్రొవైడ్ చేస్తున్నామని పేర్కొన్నారు. నైపుణ్యాలు పెంపొందించే అంశంపై ఎక్కువ అవేర్నెస్ కల్పించాలని కోరారు. విద్యార్థులు యువత చదువులతోపాటు సమాజంలో ఏం జరుగుతుందనేది తెలుసుకునేందుకు ప్రతిరోజు న్యూస్ పేపర్స్ చదవాలని, తద్వారా సమాజం పట్ల అవగాహన పెంపొందించు కోవాలన్నారు. దేశానికి సమాజానికి సేవలందించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని, భవిష్యత్తులో అంత పెద్ద స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మైండ్ లో పెట్టుకొని ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్ టీ రిజర్వేషన్ కోట ఎక్కువ ఉంటదని, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ అంకేశ్వరపు రాంచందర్ రావు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చరిత్రను విద్యార్థులు తెలుసుకో వాలన్నారు. ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని భారత ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన గొప్ప చరిత్ర బాబూ జగ్జీవన్ రామ్ దని పేర్కొన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పుట్ట రని మాట్లాడుతూ పీడిత వర్గాల ప్రజల పక్షాన నిలబడిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. అంబేద్కర్ రైటర్ అని, బాబూ జగ్జీవన్ రామ్ ఫైటర్ అని పేర్కొన్నారు. మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని హనుమకొండ నగరంలో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రముఖ వ్యాఖ్యాత మఖ్దుమ్ వ్యాఖ్యానం ఆకట్టుకోగా తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆలపించిన పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిత్ ఖాన్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్ మోహన్, వివిధ సంఘాల నాయకులు మంద కుమార్, బోట్ల భిక్షపతి, చుంచు రాజేందర్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, గద్దల సుకుమార్, కొమ్ముల బాబు, కూనమల్ల రజిత, నమిండ్ల రవీందర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం కోసం జీవితకాలం పోరాడిన బాబు జగ్జీవన్ రామ్

**• మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ • మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**హనుమకొండ, ఏప్రిల్ 5 :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సమానత్వం కోసం జీవితకాలం పోరాడిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ లు అన్నారు. శనివారంబాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమాన్ని బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం శనివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొప్పుల ఈశ్వర్ గారు మాట్లాడుతూ... బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అనే వివక్షతను ఎదుర్కొని దేశంలోఏ అత్యున్నత స్థాయికి ఎదిగారని కీర్తించారు. 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ఈ దేశానికి ఎన్నో సేవలందించారు. అనంతరం మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ ని అన్నారు. అతి చిన్న వయసులో కేంద్ర మంత్రిగా అయ్యారని దేశ ప్రజలకు ఉప ప్రధానిగా సైతం సేవలందించారని వివరించారు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారని తెలిపారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. జగ్జీవన్ రామ్ గారు నడిచిన బాట.. అనుసరించిన ఆదర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ సుధీర్ బాబు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ ఇంతల యాదగిరి, నాయకులు సల్వాజీ రవీందర్ రావు, నయీమొద్దీన్, సదాంత్, ఖలీల్, మహేందర్, కేశవరెడ్డి, వీరస్వామి, రఘు, రాజ్ కుమార్, యాకుబ్, అశోక్, దశరథం, ప్రదీప్, దేవమ్మ, రామ్మూర్తి, రాకేష్, ప్రశాంత్, అనిల్, సృజన్, చందర్, దువ్వ కనకరాజు, మహమూద్, శంకర్, శ్రీధర్, కోటేశ్వర్, వీపీ రెడ్డి, వేణులు పాల్గొన్నారు.






## భారతదేశంను, భారత రాజ్యాంగంను కాపాడుకుంటాం

**- టీపీసీసీ జనరల్ సెక్రెటరీ సత్యనారాయ**

**లక్షట్ పేట్ :ఏప్రిల్ 5 :** భారతదేశంను, భారత రాజ్యాంగంను కాపాడుకుందామని, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ లను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చెట్ల సత్యనారాయణ అన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ అదేశాల మేరకు లక్షట్టిపేట్ మున్సిపాలిటీ 6 వార్డు మోదేల లో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ వినాదంతో భారీ ఎత్తున పాదయాత్ర కాంగ్రెస్ నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చెట్ల సత్యనారాయణ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేస్తూ భారతదేశంను, భారత రాజ్యాంగంను కాపాడుకుందామని అన్నారు. ఇటీవల బీజేపీ రాజ్యాంగ విలువలను దెబ్బ తీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ దేశంలో అశాంతి నెలకొలపుతున్నాయని, మహాత్మా గాంధీ, అంబేద్కర్ ల ఆశయం సాధనకు కాంగ్రెస్ ఏ విధంగా కృసి చేస్తుందో వివరిస్తూ కాంగ్రెస్ చేసే అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలిపారు. కో ఆర్డినేటర్ చిట్ట సత్యనారాయణ, లక్షెట్టిపేట పట్టణ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, రాందేని వెంకటేష్, వెంకటస్వామి గౌడ్, రాందేని చిన్న వెంకటేష్,ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్, చాతరాజు రాజేష్, తోట రమేష్, మూల కిషన్, తోట తిరుపతి, మూల గంగాధర్, శివప్రసాద్, చాతరాజు సత్తయ్య, నవీన్ కుమార్, కుసనపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ పుట్టినరోజు వేడుక

**- నివాళులర్పించిన బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ**



**మేడ్చల్ ఏప్రిల్ 5 :**శనివారం నాడు బాబు జగ్జీజీవన్ రామ్ మాజీ ఉప ప్రధాన మంత్రి 118 వ పుట్టినరోజు సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిపి నివాళులు అర్పించడం జరిగింది పూలమాల వేసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన మాజీ జడ్పీటీసీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి. బి ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి మీసాల కృష్ణ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్. కే రాంచేందర్ రెడ్డి.బి శ్రీధర్ గౌడ్. కే నర్సిహా. వై హరి గౌడ్ సురేష్. ఉప్పరి విజయ్. చినింగళ్ల వినయ్ చంటిశ్రీనూ నర్సింగ్ నాయక్ హాలీమ్ శ్రీనివాస్ సంతోష్ నాగేష్ గౌడ్ హల్లీ, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన మాజీ గ్రంథాలయ చైర్మన్

**జూలపల్లి: ఏప్రిల్ 5 :** పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్,జూలపల్లి మండల కేంద్రానికి చెందిన మల్లెత్తుల రాజు ఇటీవలే ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో గాయపడి హైదరాబాద్ లోని హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రఘువీర్ సింగ్ జూలపల్లి లోని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను యోగ క్షేమ వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య నాయకులు పొలగాని సతీష్,మేర శ్రీనివాస్,వంగపల్లి వెంకటరమణ,మల్లెత్తుల కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.



### బాబు జగ్జీవన్ రామ్‌కి ఘన నివాళులర్పించిన

# బోయినపల్లి ప్రవీణ్ రావు..

- నేటి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి..





**కరీంనగర్,ఏప్రిల్5:** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలో జరిగిన జయంతి వేడుకల్లో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన, భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు మర్చిపోలేనివన్నారు. దేశం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన ఆలోచన , విధానాలతో చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఆరవ తేదీ బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పార్లమెంట్ పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్, శక్తి కేంద్రం, గ్రామాలు మండలాలు, జిల్లాలతో పాటు ప్రతి కార్యకర్త ఇంటిపై పార్టీ జెండా ఎగరవేయాలని తెలిపారు. అలాగే ఆరవ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నిర్దేశించిన అభియాన్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సొల్లు అజయ్ వర్మ. తణుకు సాయి కృష్ణ. చాడ ఆనంద్. నేదునూరి అనిల్. బొడ్డు అశోక్. . అరవింద్ .తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారి ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



**హనుమకొండ, ఏప్రిల్ 5 :** పర్వతగిరి మండల పరిధిలోనే రావూరు గ్రామంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర రావూరు గ్రామంలో ముగించుకొని గ్రామంలోని సన్న బియ్యం లబ్ధిదారు బండి లావణ్య - రమేష్ ల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన సన్న బియ్యంతో చేసిన వంటకాలను జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆకలిని గుర్తించి ప్రతీ ఒక్కరి కడుపు నింపాలనే ఆలోచనతో మన ప్రజా ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు భారతదేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. పేదల కోసం గొప్ప పథకం తీసుకొచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలు తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

- ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

**హనుమకొండ, ఏప్రిల్ 5 :** బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి కార్యక్రమాన్ని శనివారం కెయూలో ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని నరేష్ అన్నారు జగ్జీవన్ రామ్ కేంద్ర మంత్రిగా, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా,50 ఏండ్ల పార్లమెంటేరియన్,30 ఏండ్ల కేబినెట్ మంత్రిగా కొనసాగాడని ఆయన అన్నారు. అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు,యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువు, అట్టడుగు కులంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ చాణిక్యుడు, సామాజిక న్యాయ స్వాప్నికుడు జగ్జీవన్ గారు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారని ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అనేకమైన వివక్షతను ఎదుర్కొని దేశంలోనే అత్యున్నత స్థాయికి ఎదిగి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు జగ్జీవన్ రామ్ అతి చిన్న వయసులో కేంద్ర మంత్రిగా అయ్యారని దేశ ప్రజలకు ఉప ప్రధానిగా సైతం సేవలందించారని జగ్జీవన్ రామ్ అనుసరించిన ఆదర్శాలు ఆయన చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ కెయూ నాయకులు విజయ్ గాంధీ కిరణ్ ఉదయ్ సాయి వెంకటేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు అండగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం,ఐటీ శాఖ మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం
- నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్



**పరకాల, ఏప్రిల్ 5 :** బిఆర్ఎస్ అసమర్థ పాలన వలన ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నటువంటి వారికోసం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు 60 కంపెనీలను పరకాలకు నియోజకవర్గానికి తీసుకువచ్చి పరకాల చరిత్రలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి వారిని ఆర్థికంగా స్థిరపరచడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు అండగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిలిచారని పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ,ఐటి శాఖ మాత్యులు దుద్దిల శ్రీధర్ బాబు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సర కాలంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికలు ఇచ్చినటువంటి హామీ మేరకు 60 పెద్ద కంపెనీలతో భారీ ఉద్యోగ మేళ నిర్వహించి పరకాల చరిత్రలోనే ఒకేరోజు 2000 మందికి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిదని కొనియాడారు. ప్రతిక్షణం పరకాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి యువజన కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఇక మీదట కూడా నిరుద్యోగులు, యువతి యువకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి అండగా ఉంటామని అన్నారు. నిరుద్యోగులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి యువజన కాంగ్రెస్ ప్రక్షాళన పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, మండల అధ్యక్షులు ,మండల ఉపాధ్యక్షులు ,మండల కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

- చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం సన్న బియ్యం పంపిణీ పథకం
- పేద ప్రజల పక్షాన నిలిచే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- అటవీ,పర్యావరణం,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**హనుమకొండ, ఏప్రిల్ 5:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ లో రేషన్ దుకాణాలను లబ్ధిదారులకు సన్న బియ్యం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని లబ్ధిదారులు కూడా దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారిని నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్నే వినియోగించుకుంటూ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి సురేఖ తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు.

## హార్మోను గాస్పల్ మినిస్ట్రీస్ నూతన మందిర ప్రతిష్ట ఆరాధన కార్యక్రమానికి ఆహ్వానం

**హనుమకొండ, ఏప్రిల్ 5 :** వేలేరు మండల కేంద్రం (ఉప్పరపల్లి) గ్రామంలో హార్మోన్ గాస్పల్ మినిస్ట్రీస్ నూతన మందిర ప్రతిష్ట ఆరాధన కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి లను వేర్వేరు గా కలిసి ఈ నెల 7 వ తారీఖున విచ్చేయవాల్సిందిగా ఆహ్వానించడం జరిగింది. వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, అందె వెంకటరాజం, బాణాల సుధాకర్,అందె సురేష్, ఇమ్మాన్యుయేల్, తదితరులు పాల్గొని ఆహ్వానించారు.







## భద్రకాళి అమ్మవారికి లక్ష చామంతి పూలతో పుష్పార్చన

**హనుమకొండ, ఏప్రిల్ 5 :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవములు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఏడవ రోజు కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జపహోమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష పసుపు రంగు చామంతికా (చామంతి) పూలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. శనివారం లక్షపుష్పార్చన కార్యక్రమానికి ఉభయదాతలుగా కరీంనగర్ వాస్తవ్యురాలు బాలజనని వ్యవహరించారు. అనంతరం ఉభయదాతలకు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

## శ్వేతార్కలో ఘనంగా భవాని అష్టమి పూజలు



**హనుమకొండ, ఏప్రిల్ 5:** హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణంలో కొలువుతీరి తెలంగాణ గణపతి గా భాసిల్లుతున్న స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయం భవాని వేడుకలు నిర్వహించబడ్డాయి. శనివారం చైత్ర శుద్ధ అష్టమిని పురస్కరించుకొని భవాని అష్టమి వేడుకలలో భాగంగా ఆలయంలో కొలువైన అన్నపూర్ణాదేవికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు చేయడం జరిగింది. ఆలయ అర్చకులు ఆనంద్ త్రిపాఠి మనోజ్ త్రిపాఠి హరి కృష్ణ స్వామి ఆధ్వర్యంలో రాధాకృష్ణ శర్మ సాయి కృష్ణ శర్మ నేతృత్వంలో సుమారుగా 51 కిలోల పసుపు, కుంకుమ నీళ్లతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం జరిగింది అనంతరం అమ్మవారికి అలంకారం చేసి అష్టోత్తర శతనామార్చన పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ.. గత ఎనిమిది రోజులుగా శ్రీరాముల వారి నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టుగా రేపు శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం ఉదయం 11 గంటలకు సీతారాముల కల్యాణోత్సవం అత్యంత వైభవ వేదంగా నిర్వహించనున్నట్లు తెలిపారు నవరాత్రులలో భాగంగానే అమ్మవారికి భవానిఅష్టమి పూజలు నిర్వహించినట్లుగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు కార్యకర్తలు లక్ష్మీ శీనమ్మ ఉమారాణి కల్పన భాగ్యలక్ష్మి వారికొల్ సాయి వెంకట సాయి తేజ పవన్ కుమార్ గౌతమ్ తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి కుటుంబాన్ని పరామర్శించిన నమిండ్ల శ్రీనివాస్

**హనుమకొండ, ఏప్రిల్ 5 :** హాసన్ పర్తిలో దాడి రవి కూతురు దాడి కీర్తి ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా.. ఈ విషయం తెలుసుకొని, శనివారం రాష్ట్ర JBJBJS కో-ఆర్డినేటర్ పీసీసీ జనరల్ సెక్రటరీ నమిండ్ల శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట దేవరకొండ ఐలేశ్వర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల మధు, సంపత్ తదితరులు ఉన్నారు.





## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

**- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెల్లడి**



**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 5:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో శనివారం అర్హులైన అందరికీ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.తొర్రురు మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు మరియు పట్టణంలోని పలు వార్డుల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.తొర్రురు పట్టణ కేంద్రంలోని పట్టణ కేంద్రంలో వైద్యం ఖర్చుల నిమిత్తం పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు చేసుకున్న మండలంలోని వీవిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు సుమారు 18,28000రూ,,విలువ గల చెక్కులను పంపిణీ చేసినారు.సకాలంలో ప్రభుత్వం చెక్కులు అందజేస్తుడడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిధి అని అన్నారు, వైద్యం ఖర్చులు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న అర్హులైన అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజురైనా చెక్కులను అందించడం జరిగిందని,రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదర స్వభావాన్ని చూపిస్తున్నారని అన్నారు,గత ప్రభుత్వంలో వాళ్ల పార్టీ బీఆర్ఎస్ పార్టీ వాళ్ళకే ప్రభుత్వ పథకాలు అందేవి అని,ప్రజా ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందుతున్నట్లు తెలిపారు,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులు అందరు వినియోగి ంచుకోవాలని తెలిపారు,ప్రజలందరూ సీఎంఆర్ఎఫ్ పథకం పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రజలందరికి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పట్టణ పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు,పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**హనుమకొండ, ఏప్రిల్ 5 :** హనుమకొండ అంబేద్కర్ భవన్ లో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం జరిగిన జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ రాష్ట్ర కార్యదర్శి మహనీయుల జయంతి కార్యక్రమాల చైర్మన్ రామ్ చందర్ వైస్ చైర్మన్ బండారి సురేందర్ గద్దల సుకుమార్ మహనీయుల జయంతి కార్యక్రమాల డైరెక్టర్ ఎర్రచంద్రమౌళి షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్ డి ఓ డిడి సోషల్ వెల్ఫేర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అన్ని కుల సంఘాల నాయకులు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజులు మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ యుక్త వయసులోనే రాజకీయాలలో ప్రవేశించి గాంధీ ఆలోచన విధానానికి ఆకర్షితుడై స్వతంత్ర పోరాటంలో పాల్గొంటూ అన్నగారిన వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేసి ఎమ్మెల్యేగా ఎంపీగా గెలుపొంది దేశ ఉప ప్రధానిగా స్థాయికి ఎదిగినారు హర్నిశలో పార్లమెంటులో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన మహనీయుని భావితరాలకు తెలిసే విధంగా జయంతి వర్ధంతి ఉత్సవాలు నిర్వహించాలని కోరారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు





**హనుమకొండ, ఏప్రిల్ 5:** హనుమకొండ అంబేద్కర్ భవన్ నందు షెడ్యూల్ కులాలు అభివృద్ధి శాఖ హనుమకొండ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హనుమకొండ డిసిసి అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీస్ ఖాన్ తో కలిసి తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తొలుత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు దళిత, గిరిజన సంఘాల నాయకులు ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, దళిత, గిరిజన సంఘాల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు బాబూజీ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తన జీవితమంతా కూడా అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో వాసు చంద్ర, ప్రజా ప్రతినిధులు, దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవవందనమ్ సమర్పించారు..

**• పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి**





**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 5:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ పాలకేంద్రం వద్ద గల జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పూలమాలవేశ నివాళులర్పించారుఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ బాబు జగజీవన్ రామ్ భారత రాజకీయాల్లో ఎనలేని సేవలు అందించిన గొప్ప నేత అని కొనియాడారు. ఆయన దళితుల హక్కుల కోసం పోరాడిన సామాజిక నాయకుడే కాక, దేశ స్వాతంత్ర్యం తర్వాత పలు ముఖ్యమైన పదవుల్లో దేశానికి అద్భుత సేవలు అందించిన గొప్ప పరిపాలకుడిగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.బాబు జగజీవన్ రామ్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారని, నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన తీసుకున్న చర్యలు, చూపిన నైతికత, ప్రజాస్వామ్య నిబద్ధత ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.ఇలాంటి మహానాయకుల జయంతులను జరుపుకోవడం ద్వారా వారి సేవలను గుర్తు చేసుకోవడమే కాదు, వారి ఆశయాలను సాకారం చేయడానికి మనం కట్టుబడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, సామాజిక సేవకులు, పౌరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, పట్టణ, మండల అధ్యక్షులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అజాత శత్రువుగా రాజకీయ,సామాజిక రంగాల్లో వెలుగొందిన జగ్జీవన్‌రామ్...

**• బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**



**తిమ్మాపూర్,ఏప్రిల్5:** అణగారిన ప్రజల శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసి, అజాతశత్రువుగా రాజకీయ సామాజిక రంగాలలో వెలుగొందిన జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు,సామాజిక న్యాయ పోరాట యోధుడు,అణగారిన వర్గాల ఆశాదీపం,,విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి,సమర్థ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడు బాబు జగ్జీవన్ రామ్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున మొగిలిపాలెం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయులన్నారుదళితులకు ఓటు హక్కు కోసం ముందుండి పోరాడిన మహానేత అని తెలిపారు. దళిత హక్కుల కోసమే కాకుండా మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొనే వారనీ, తాను పాల్గొనడమే కాక అందరినీ చైతన్యపరిచే వారన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారనీ,అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారనీ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. .బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట.అనుసరించిన ఆదర్శాలు చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చ కార్యదర్శి ఎర్ర లక్ష్మణ్, మండల జనరల్ సెక్రెటరీ తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు దురుశెట్టి రమేష్ ,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు స్వామి, బూత్ అధ్యక్షులు అరవింద్, సంపత్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధన్.. జోరుగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర..



**హనుమకొండ, ఏప్రిల్ 5 :** రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో శనివారం రోజున వరంగల్ పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం గ్రామం నుంచి నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ - వరద రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలతో అన్నారం గ్రామం నుంచి వ్యయా దూప తండా పెద్ద తండా, మొత్య తండా, రావూరు గ్రామం వరకు సుమారు 6 కిలో మీటర్లు మేర రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. తొలుత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా అధ్యక్షురాలు స్వర్ణ పూలమాలవేసి నివాళులర్పించి, రాజ్యంగ పరిరక్షణ యాత్ర ప్రారంభించారు. జై బాపు, జై భీమ్, జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని నినాదాలు చేశారు. రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహూల్ గాంధీ, జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గ లో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. బిజెపి అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తా మన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా, అంబెద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యంగా స్పూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలనా సాగిస్తోందని దుయ్యబట్టారు. నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధానికి పేద ప్రజలకంటే బడా బాబులే ముఖ్యం అని అన్నారు. ఈ





కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని , డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ కుందూరు వెంకటరెడ్డి, మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడుగు వినయ్ కుమార్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గ్రూప్-1లో 86వ ర్యాంక్ సాధించిన విలాయాత్ అలీనీ ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే నాగరాజు

**హనుమకొండ, ఏప్రిల్ 5 :** హనుమకొండ సుబేదారీ ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు ఐనవోలు మండల పరిధిలోని పున్నేల్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఇలియావత్ అలీ ఇటీవల ప్రకటించిన టిజిపిఎస్సి గ్రూప్- 1 ఫలితాల్లో 489.5 మార్కులతో రాష్ట్రస్థాయిలో 86వ ర్యాంక్ జోనల్ స్థాయిలో బీసీ కేటగిరీలో మొదటి ర్యాంక్ సాధించిన సందర్భంగా మహమ్మద్ ఇలియావత్ అలీ ని,వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘనంగా సన్మానించి స్వీట్ తినిపించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇలియావత్ అలీ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గ్రూప్- 1 లో రాష్ట్రస్థాయి మంచిర్యాంకు సాధించినందుకువారి తండ్రిని శాలువాతో సత్కరించి ఎమ్మెల్యే నాగరాజు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, ఐనవోలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈనెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై మిలియన్ మార్చ్.

**● సెక్యులర్ వాదుల ముసుగులో మైనారిటీలకు అన్యాయం చేస్తున్న చంద్రబాబు, నితీష్ కుమార్..**

**● మహమ్మద్ తాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ కరీంనగర్...**




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 5:** ఇటీవల కేంద్రం లోక్ సభ, రాజ్య సభలో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈ బిల్లు వల్ల ముస్లిం జాతికి అన్యాయం జరుగుతుందని సవరణ పేరుతో ముస్లింల వక్ఫ్ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చూస్తుందని పేర్కొంటూ నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ పలువురు మైనారిటీ నేతలతో కలిసి డిసిసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మహమ్మద్ తాజుద్దీన్ మాట్లాడుతూ... ఈ దేశంలో రైల్వే, రక్షణ శాఖ వక్ఫ్ కు 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. 1995 చట్టం ప్రకారం దేవుని (అల్లా) పేరుమీద ఈ భూములు అల్లాకు ఇవ్వడం జరిగింది. ఈ భూములను ప్రైవేటుపరం చేయడానికి ముస్లింలకు అన్యాయం చేసి, మరొక వర్గం వారిని సంతృప్తి పరచడానికి బిజెపి కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ మెజారిటీతో ఉభయ సభలలో బిల్లును ఆమోదింప చేసింది. సెక్యులర్ పార్టీలు అని చెప్పుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, చిరాక్ పాశ్వాన్, దేవగౌడ ముస్లింల ఓట్లను దండుకొని నేడు మతతత్వ పార్టీతో చేతులు కలిపి బిల్లుకు మద్దతు ఇవ్వడం దారుణం, వీరికి రాబోయే ఎన్నికల్లో ముస్లింలు బుద్ధి చెప్పడం ఖాయం వక్ఫ్ ఆస్తుల ప్రయోజనాలు పేద ముస్లింలకు చెందాలని ప్రచారం చేసుకుంటూ ముస్లింలకు అతి పెద్ద ద్రోహం చేస్తున్నారు బిజెపి నేతలు. దేవాదాయ శాఖ, క్రైస్తవ మిషన్, సిక్కుల కమిషన్ బోర్డు లలో ఆయా మతాలకు చెందిన వారిని మాత్రమే సభ్యులుగా చేర్చి వక్ఫ్ కమిటీలో మాత్రం ముస్లిం యేతరులతో కమిటీ ఏర్పాటు చేయడం వెనుక బిజెపి ప్రభుత్వం మైనారిటీ వర్గాన్ని టార్గెట్ చేయడం దారుణం. ముస్లిం యేతరులు వక్ఫ్ కు చేసే ఫండింగును ప్రభుత్వం స్వీకరించవద్దు. అంధ భక్తులను సంతృప్తి పరచడానికి బిజెపి చేస్తున్న ఈ ప్రయత్నాలను సెక్యులర్ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ చాలామంది సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగింది, వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పేరుతో బిజెపి కేంద్ర ప్రభుత్వం మైనారిటీలకు చేస్తున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈనెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండి పై మిలియన్ మార్చ్ నిర్వహించనున్నాము, ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గరి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరుకానున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు పదివేలకు పైగా ముస్లిం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ మిలియన్ మార్చ్ లో పాల్గొంటారు. దేశవ్యాప్తంగా ఎంతో మంది మేధావులు, విశ్లేషకులు దీనిని వ్యతిరేకిస్తున్నారు, బిజెపి పాలనలో దేశవ్యాప్తంగా 25% వక్ఫ్ భూములు ఇతరుల కబ్జాలో ఉన్నాయి, ఆక్రమణకు గురైన వక్ఫ్ ఆస్తులపై విచారణ చేపట్టి ఆస్తులను తిరిగి అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలి, ఈ జాబితాలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో దాదాపు 30 ఎకరాల వక్ఫ్ భూమిని స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆక్రమించినారు, ప్రస్తుతం దీనిపై కోర్టులో విచారణ కొనసాగుతుంది, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై విచారణ జరిపించి ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి, తప్ప ఈ విధంగా బిల్లులు ప్రవేశపెట్టి ముస్లింలకు అన్యాయం చేయవద్దని డిమాండ్ చేస్తున్నాం, వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా అంచలంచెలుగా నిరంతర ప్రక్రియగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నిహాల్ అహ్మద్, లయీక్ ఖాద్రి, అబ్దుల్ రెహమాన్, కలిముద్దీన్, మహమ్మద్ అమీర్, మహమ్మద్ చాంద్, మహమ్మద్ పాషా, హనీఫ్, షబానా బేగం, బషీర్, అజ్మత్, సిరాజ్, అక్బర్ ఖురేషి, జాఫర్, ఇర్ఫాన్, ఎం ఎం రెహమాన్, ఫిరోజ్, అబ్దుల్ భారీ, మున్ను, ఆరిఫ్, షాకీర్, సలీం, జమీల్, సయ్యద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు








**కరీంనగర్,ఏప్రిల్ 5:** కరీంనగర్ పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన భారతదేశ మొదటి ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్118వ జయంతి వేడుకలను పురస్కరించుకుని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని, దళితులకు ఎంతో సేవ చేసిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి అని, ప్రతీ ఒక్కరు అతన్ని ఆదర్శంగా తీసుకోవాలని , అతడి దారిలో నడవాలని తెలియజేసిన మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మరియు కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మరియు అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేష్ పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయే పథకం సన్న బియ్యం పంపిణీ పథకం

**● ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలకు పెద్ద పీట ● సన్న బియ్యం పంపిణీ ద్వారా 3వేల కోట్ల అదనపు భారం ● ఎమ్మెల్యే కడియం శ్రీహరి**







**హనుమకొండ, ఏప్రిల్ 5:** చరిత్రలో నిలిచిపోయే పథకాన్ని చేపట్టి, పేద ప్రజల కడుపు నింపే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని నిరూపించారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జఫర్ గడ్ మండలం రఘునాథపల్లి, కునూరు, కొనాయిచలం, జఫర్ గడ్, తీగారం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. రాష్ట్రంలో పేదవాళ్ళు, పెద్దవాళ్ళు అనే తేడా లేకుండా అందరూ ఒకే రకమైన బియ్యం తినాలి అనే ఆలోచనతో దేశ చరిత్రలోనే చరిత్రత్మకమైన నిర్ణయం తీసుకున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అభివర్ణించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తూ తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 90లక్షల రేషన్ కార్డులు ఉండగా 2కోట్ల 81లక్షల 50వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, ఇప్పుడు కొత్తగా వచ్చిన దరఖాస్తుల ద్వారా మరో 10లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు కానున్నాయని మొతంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి లబ్ధి చేకూరానుందని తెలిపారు. మొత్తం బియ్యం పంపిణీకి రూ. 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 8వేల కోట్లు అయితే కేంద్ర ప్రభుత్వ వాటా 5వేల 500కోట్లు అని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరి ఆదరణ, ఆశీస్సులు ఉండాలని కోరారు. నియోజకవర్గంలో గత పాలకులు అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారని ఆరోపించారు. పదవులు అమ్ముకున్నారు, పనులు అమ్ముకున్నారు, పథకాలు అమ్ముకున్నారని, వారికీ తెల్లారిలేస్తే తాగుడు, తినుడు, ఎగురుడు, దునుకుడే పనిగా పెట్టుకున్నారని ఏద్దేవా చేశారు. ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. గడిచిన 10ఏళ్లలో నియోజకవర్గంలో రాజకీయం గాడి తప్పిందని, అభివృద్ధి అస్తవ్యస్తం అయిందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి అంటింటిని గాడిలో పెట్టె ప్రయత్నం చేస్తున్నానని, ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లు మంజూరు తీసుకువచ్చి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయించానని వెల్లడించారు. శంకుస్థాపనలు చేసిన పనులన్నీ టెండర్లు పూర్తి అయి పనులు ప్రారంభం అయ్యాయని 2ఏళ్లలో అభివృద్ధి పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించడం మాత్రమేనని పేర్కొన్నారు. నేను ఎక్కడా తప్పు చేయను, ఎవరి ముందు తల వంచనని స్పష్టం చేశారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజల గౌరవం పెంచే విధంగానే నా పని తీరు ఉంటుందని వివరించారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధితులకు అండగా నిలిచిన బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్...

**కరీంనగర్,ఏప్రిల్5:** వీసా ఇప్పించి విదేశాలకు పంపిస్తామన్న మాయ మాటలకు మోసపోయిన గల్ఫ్ బాధితులకు బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే బతుకు దేరువు కోసం విదేశాలకు వెళ్లాలనుకునే వారిని ఆసరాగా చేసుకుని, నిరుపేదల దగ్గర మూడు కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి, వాళ్లందరినీమోసం చేసి, గత నాలుగైదు సంవత్సరాలుగా ముఖం చాటేసి తప్పించుకు తిరుగుతున్న విజయవాడకు చెందిన కుర్మా మోజెస్ పై అక్కడి పోలీస్ స్టేషన్ లో కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ కేసు పెట్టించి బాధితులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా దూబల శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడ లోని మధురానగర్ రైల్వే సొసైటీకి చెందిన కుర్మా మోజేష్ విజయవాడ లో యూనివర్సల్ ట్రావెల్స్ సంస్థ నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే 2019 నుండి 2023 మధ్యలో అనేకమంది నిరుపేదలను విదేశాలకు పంపిస్తామని ఒక్కొక్కరి దగ్గర నుండి 10 లక్షలు వసూలు చేసి, నేటికీ పంపించకుండా బాధితులకు కనిపించకుండా తప్పించుక తిరుగుతున్నాడని పేర్కొన్నారు. ఈ విషయంలో కరీంనగర్ కు చెందిన బాధితులు తనను సంప్రదించడంతో కర్మా మోజస్ ఆచూకీ కోసం వెతికి అతనిపై విజయవాడలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వీలైనంత త్వరలో నిందితునిపై తగిన చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని పోలీసు అధికారులు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఇట్టి సమస్య పరిష్కారం కోసం అండగా నిలిచిన దుబ్బాల శ్రీనివాస్ కు బాధితులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.



# బాబు జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులు

**● జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**



**హనుమకొండ, ఏప్రిల్ 5 :** భారత దేశ మాజీ ఉప ప్రధాని శ్రీ. బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, ఏం.ఎల్.సి బసవరాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ లు బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మిక శాఖా మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పనిచేసారు..దేశంలో ఎన్నో చట్టాలను ప్రవేశపెట్టిన ఘనత బాబు జగ్జీవన్ రాం కె దక్కుతుందని అన్నారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం మరువలేనిదని ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు, నేషనల్ డాక్టర్ పులి అనిల్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎం. విజయ్ కుమార్, బండారి జనార్ధన్, హన్మకొండ రాజేందర్, మహమ్మద్ జాఫర్, మాడిశెట్టి సతీష్, ఎస్. కుమార్ యాదవ్, మహమ్మద్ నసీర్, మాడిశెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

ఆదివారం,
06 ఏప్రిల్ 2025



## త్రాగునీటి సమస్య గురించి చెప్పిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, ఏప్రిల్ 5:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో నర్సింహులపల్లి గ్రామంలో (కొత్త ఇండ్ల వద్ద )త్రాగు నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకు వెళ్లడం తో వెంటనే బోర్ బండి పంపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలిపినారు.

## బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన దళిత నాయకులు పూడూరి మల్లేశం




**రామడుగు, ఏప్రిల్ 05 :** చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం గోపాల్రావుపేట గ్రామంలో పూజ్య బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసినివాళులు అర్పించడం జరిగింది. పురాణం రమేష్ కొలిపాక కమలాకర్ దాసరి అంజయ్య కల్లెం తిరుపతి అమర కొండ బీరయ్య దాసరి గంగయ్య దాసరి శేఖర్ గంధం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా.. సీఎం రిలీఫ్ ఫండ్







**హనుమకొండ, ఏప్రిల్ 5 :** పేద ప్రజల ఆరోగ్యానికి నేను ఉన్నా అంటూ భరోసా ఇచ్చేది.. సీఎం రిలీఫ్ ఫండ్ అని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామానికి చెందిన కుంట వెన్నెల సంరక్షకులు భీమయ్య, రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన శాడ సునీత భర్త ఆంజనేయులు, ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన భూక్య వసంత భర్త గణేష్ లు అనారోగ్యంతో బాధపడుతూ.. చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వారికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ. 2.50 వేలు, 2.50 వేలు, 2 లక్షలు మొత్తంగా 7లక్షల రూపాయల LOCలను హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తపించిన నేత జగ్జీవన్ రామ్...

**● ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ ఈ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం**



**కరీంనగర్,ఏప్రిల్5 :** మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్118 వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర కార్మిక వ్యవసాయ రక్షణ శాఖ మంత్రి పదవులు చేపట్టడంతో పాటు ఉప ప్రధానిగా సేవలు అందించిన జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకులు, వారు స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఈ దేశంలో జీవిస్తున్న ప్రజలందరూ సమాన హక్కులు అనుభవించడానికి దోహదపడిన వ్యక్తి, ఆ మహానేతను స్మరించుకుంటూ వారి ఆలోచన విధానాన్ని అనుసరిస్తూ వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులమైన మేమంతా నిరంతరం కృషి చేస్తామని, వారి ఆశయాలను అందిపుచ్చుకున్న వారి కుమార్తె మీరా కుమారి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రముఖ పాత్ర వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్ ఒద్దిన్, పులి ఆంజనేయులు గౌడ్,కర్రసత్య ప్రసన్న రెడ్డి, కొరివి అరుణ్ కుమార్,బొబ్బిలి విక్టర్, పంజాల స్వామి గౌడ్,నిహాల్, లాయక్,కర్రరాజశేఖర్, వంగల విద్యాసాగర్, మాదాసు శ్రీనివాస్,వెన్నం రజిత రెడ్డి,హస్తపురం తిరుమల, శ్రీరాముల రమేష్ శ్రీనివాస్, హసీనా, కవిత,జ్యోతి రెడ్డి, శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ప్రకటించాలి





**గంగాధర, ఏప్రిల్ 5:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు. గంగాధర మండలం మధురానగర్ లో బైక్ ర్యాలీని ప్రారంభించి గంగాధర మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ నిలిచారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండల కేంద్రంలో నిర్వహించిన మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరైనారు.ఈ సందర్భంగా మండలంలోని మధురానగర్ నుండి గంగాధర మండల కేంద్రం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని మధురానగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గంగాధర మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని యువత సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని, ఎస్సీ సబ్ ప్లాన్ను అమలు చేసి గ్రామాల్లో దళిత కాలనీలను అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.పదేండ్ల కాలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,వెలిచాల తిర్మల్ రావు,దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి,రోమల రమేష్ , దోమకొండ మల్లయ్య,ద్యావ శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్, గంగాధర శంకర్, లింగాల దుర్గయ్య, ద్యావ సంజీవ్, గంగాధర శ్రీకాంత్, గంగాధర రమేష్, చిలుముల రాజయ్య, గంగాధర రఘు, శనిగరపు నరేష్, తాళ్ళ శ్రీనివాస్, తాళ్ళ స్వామి , తాళ్ళ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతి కోసం పోరాడిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

**● టేక్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్**

**టేక్మాల్, ఏప్రిల్ 05:** భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రమైన టేక్మాల్ లోని ఎంపీపీ ఎంపీపీ కార్యాలయం ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ ,మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబూ జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని అన్నారు.భారతదేశానికి బాబూ జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవని అభివర్ణించారు. వారి హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానవని అభివర్ణించారు. దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని ఉద్ఘాటించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్. మజార్. ఆకుల పాపయ్య. భక్తుల కిషోర్. మహేష్ రెడ్డి. లక్ష్మణ్.శేషు. పులి మల్లేశం. శివకుమార్. తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌జికేలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు

**● ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు డాక్టర్,,గోల్లూరి రాజు**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 5:**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం రాజీవ్ గృహ కల్ప కాలనిలోని డాక్టర్,,బి ఆర్ అంబేత్కర్ మరియూ బాబు జగ్జీవన్ రామ్ సెంటర్లో ఆర్ జి కే కాలనీ, ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు డాక్టర్,,గోల్లూరి రాజు అధ్యక్షతన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్,బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలును మహాను బావులకు పూల మాలల తో గొప్పగా, ఘనంగా నివాళులు అర్పించారు సందర్భంగా డాక్టర్,,రాజు మాట్లాడుతు డాక్టర్,బాబు జగ్జీవన్ రామ్, ఆల్ ఇండియా డిప్రెస్ట్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు అని అన్నారు. అనంతరం జయంతి ఉత్సవాల ముఖ్య అతిథిలుమాజీ కౌన్సిలర్ మంగళ పూరి వెంకటేష్, మాజీ వార్డ్ మెంబర్ కొత్త భాస్కర్ గౌడ్, ముదిరాజ్ సంఘ అధ్యక్షులు, ఈగ రాజు ముదిరాజ్,మాదాసి రవి, నామాడి రాజా,బి ఆర్ ఎస్ వార్డు అధ్యక్షులు కన్నయ్య, దాసు, కొమరయ్య, పాండు, ఈశ్వర్ లు మాట్లాడుతు బాబు జగజీవన్ రామ్ సుదీర్ఘ కాలంగా పార్లమెంటేరియన్ గా కేంద్రమంత్రిగా, ఉప ప్రధానిగా ఆధునిక భారత దేశపు నిర్మణానికి స్ఫూర్తివంతమైన సేవలు అందించారాని, అదే విదంగా స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా,రాజకీయవేత్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావానికి విశేష సేవాలాందించిన భారత మాజీ ఉప ప్రధానీ డా,,బాబూ జగ్జీవన్ రామ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ జి కే కాలనీ పెద్దలు ప్రజలు పాల్గొని జయంతి కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు,

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్.సుంకె రవిశంకర్ మాజీ ఎమ్మెల్యే





**గంగాధర, ఏప్రిల్ 5:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర లో ఈరోజు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గంగాధర మండల కేంద్రంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 'స్వాతంత్ర్యోద్యమ నేత, సంస్కరణవాది,పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదిని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త, భారత దేశ మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్ సేవలు గొప్పయని ఈ సందర్భంగా అయన కొనియాడారు.

## రామంతాపూర్ అంబేద్కర్ సేవ సంఘం ఆధ్వర్యంలో డా. బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి



**హైదరాబాద్, ఏప్రిల్ 5:** ముత్యాల జంగయ్య అధ్యక్షతన డా.ఎ బాబు జగ్జీవన్ రామ్ గారి118వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా ముత్యాల జంగయ్య మాట్లాడుతూ.. నాడు ఉన్న పరిస్థితులు మనువాదం పెచ్చర్లుతున్న సమయంలో అతికింది స్థాయి నుండి డా. బాబు జగ్జీవన్ రామ్ ఉన్నత శిఖరాలను అవరోధించడమే కాకుండా బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం కృషిచేసిన మహా యోధుడు అని కొనియాడారు. సంఘం ఛైర్మెన్ ముత్యాల నర్సింహా, ముఖ్య నాయకులు, ముత్యాల చిన్న నర్సింహా, ఆరూరి ఈశ్వర్, జుట్టు నర్సింహా, ముత్యాల రమేష్, ముత్యాల అంజన్న, ముత్యాల లక్ష్మణ్, సీమ కన్ల జంగయ్య గారు, ముత్యాల బాబురావు, ఆరూరి ఆనంద్ (అర్జున్ ), గుండె బిక్షపతి, ముత్యాల నాగులు, ముత్యాల ఇలేష్, ముత్యాల ప్రేమ్, ముత్యాల, కుమార్, ముత్యాల పాండు, ముత్యాల మహేష్, బలరాం, రాకేష్, బోయ వెంకట రమణ, చిట్యాల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## రేకుర్తిలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు...

**కరీంనగర్ రూరల్, ఏప్రిల్5:** కరీంనగర్ రూరల్ రేకుర్తి 18వ 19వ డివిజన్ ఐ హాస్పిటల్ చౌరస్తాలో బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి పురస్కరించుకొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు జాడి బాల్ రెడ్డి గారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ ఉప ప్రధాని చేపట్టిన తర్వాత దేశానికి అనేక సేవలు అందించారని పేదల పెన్నది రేషన్ బియ్యాన్ని పేద వారికి అందించారని అన్నారు వారి సేవలను కొనసాగించాలని అన్నారు.60 డివిజన్ శక్తి కేంద్ర ఇంచార్జ్ వాసు 37వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్ వరాల దేవేందర్ జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి గోదరి నరేష్ ఎర్రోళ్ల ప్రశాంత్ పశ్చిమ జోన్ ప్రధాన కార్యదర్శి మామిడి రమేష్ అస్తపురం లింగయ్య అస్తాపురం కొండగట్టు కుంభాల కిష్టయ్య పాల్గొన్నారు.



# రామో విగ్రహావాన్ ధర్మః



రామో విగ్రహావాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చందప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు, నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమాసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷-థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో



శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చంద్రప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.


# సమిష్టి డిమాండ్ తగ్గిపోతోంది



సాధారణంగా సమష్టి డిమాండ్ (మొత్తం డిమాండ్) అంటే ఒక నిర్దిష్ట ధర వద్ద, ఒక నిర్దిష్ట కాలంలో వస్తువులు, సేవలకు మార్పిడి చేయబడిన మొత్తం ద్రవ్యంగా వ్యక్తీకరించబడుతుంది. మొత్తం డిమాండ్‌ను సాధారణంగా వినియోగం, పెట్టుబడి, ప్రభుత్వ వ్యయం, నికర ఎగుమతులు వంటి నాలుగు వనరుల మొత్తంగా వర్ణిస్తారు. ప్రపంచ సమష్టి డిమాండ్ తగ్గడానికి దోహదపడే ప్రధాన అంశాలుగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం వంటి వి ఉన్నాయి. ప్రపంచ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, జీవన వ్యయ సంక్షోభం, ఇంధన ధరలు, వడ్డీ రేటు పెంపుదల, ప్రపంచ పరపతి కఠినత్వం, కొవిడ్ మహమ్మారి పరిణామాలు, లాజిస్టిక్స్ సవాళ్లు, ముడి పదార్థాల కొరత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, వాణిజ్య అనిశ్చితి మొదలైనవి మొత్తం డిమాండ్ తగ్గడానికి కారణమవుతున్నాయి.సమష్టి డిమాండ్ తగ్గడం వల్ల వాస్తవ స్థూల దేశీయోత్పత్తి, ఆర్థిక ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ప్రకారం 2025, 2026 సంవత్సరాల్లో ప్రపంచ వృద్ధి 3.3 శాతంగా అంచనా వేయబడింది, ఇది చారిత్రక (2000-19) సగటు 3.7 శాతం కంటే తక్కువ. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో మందగమనం ప్రపంచ డిమాండ్ బలహీనపడటానికి దోహదం చేస్తుంది. అమెరికా, యూరోపియన్ దేశాల నుండి చైనా, భారతదేశం, బ్రెజిల్ వరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ద్రవ్యోల్బణం, వడ్డీరేటు పెంపుదల, ప్రపంచ సరఫరా గొలుసు అంతరాయాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మిశ్రమం కారణంగా తగ్గుతున్న సమష్టి డిమాండ్ సమస్యను ఎదుర్కొంటున్నాయి.అనేక ఇతర ఆర్థిక వ్యవస్థల మాదిరిగానే భారతదేశం కూడా తగ్గుతున్న మొత్తం డిమాండ్ (%యాస్త్రస్త్రతీవస్త్రుఫ్వ ణవమ్ఖుఅ౦%) ద్వారా గణనీయంగా ప్రభావితమవుతుంది. భారతదేశంలోమొత్తం డిమాండ్‌లో తగ్గుదల ప్రధానంగా తగ్గిన వినియోగం, తగ్గిన పెట్టుబడి, తగ్గుతున్న ప్రభుత్వ వ్యయం, బలహీనమైన నికర ఎగుమతుల నుండి వస్తుంది. ఏదేశమైనా దేశీయ వినియోగంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇది దాని స్థూల దేశీయోత్పత్తిలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల, డిమాండ్‌లో ఏదైనా మందగమనం ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో భిన్న పరిణామాలను కలిగిస్తుంది. ఆర్థిక మాంద్యం, పేదరికం, అసమానత, రాజకీయ అస్థిరత, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంపై ప్రభావం, నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు) వంటి విస్తృత ఆర్థిక పరిణామాల కారణంగా భారతదేశం తగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతుంది.ఈ ప్రభావాలు ఉపాధి నుండి వ్యాపార పెట్టుబడి, ఎగుమతులు, ఆర్థిక ఆరోగ్యం వరకు వివిధ రంగాలలో అలలు రేపుతాయి. భారతదేశంలో మొత్తం డిమాండ్‌ను ప్రభావితం చేసే కీలక అంశాలు చూసినపుడు ద్రవ్యోల్బణ ఒత్తిడి ఫిబ్రవరి 2025లో 3.6%. ఇది కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది, వినియోగాన్ని ప్రభావితం చేస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు ప్రతిస్పందనగా వడ్డీ రేట్లను పెంచింది, ఇది ప్రైవేట్ పెట్టుబడి, వినియోగాన్ని తగ్గించవచ్చు, ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అమెరికా, చైనా మందగమనం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కోవిడ్ మహమ్మారి వంటి ప్రపంచ అంశాలు భారతదేశ ఎగుమతులు, పెట్టుబడి రాకపోకలు ద్రవ్యోల్బణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి.ప్రభుత్వ సంస్కరణలు వస్తువులు, సేవల పన్ను (జిఎస్‌టి), మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి నిర్మాణాత్మక సంస్కరణలు దేశీయ తయారీ, పెట్టుబడి ఎగుమతులను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, వాటి పూర్తి ప్రభావాలు కార్యరూపం దాల్చడానికి సమయం పట్టవచ్చు. డిసెంబర్ 2024లో, భారత దేశంలో ప్రైవేట్ వినియోగం స్థూల దేశీయోత్పత్తిలో 64.8% వాటాను కలిగి ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గ్రామీణ భారతదేశం గణనీయమైన కోలుకుంది. అయినప్పటికీ పట్టణ ప్రాంతాలు ఇప్పటికీ మొత్తం వినియోగంలో ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి. అయితే, వ్యవసాయ ఇబ్బందులు, ఆదాయ అసమానత ఇతర నిర్మాణాత్మక సవాళ్ల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధి కొద్దిగా నెమ్మదిగా ఉంది. భారతదేశ రిటైల్ రంగం దేశ స్థూల దేశీయోత్పత్తికి దాదాపు 10% దోహదపడుతుంది.వచ్చే దశాబ్దంలో దాదాపు 9- 10% కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) వద్ద వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది, 2032 నాటికి దాదాపు %వి%2 ట్రిలియన్ల విలువను చేరుకుంటుంది. భారతదేశ వినియోగదారుల విశ్వాసం హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అధిక ఇంధన ధరలు ఉపాధి ఆందోళనల కారణంగా 2024లో వినియోగదారుల ఆశావాదం తగ్గినట్లు నీల్సన్ ఐక్యూ వినియోగదారుల విశ్వాస సూచిక చూపించింది.సాంకేతికత, ఇ-కామర్స్, తయారీ వంటి రంగాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రవాహాలు బలంగా ఉన్నాయి. 2024లో, ఏప్రిల్-డిసెంబర్ కాలంలో భారతదేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) 27% పెరిగాయి. అయితే, అధిక నిష్క్రమణల కారణంగా నికర ఎఫ్‌డిఐ తగ్గింది. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో, భారతదేశ ప్రభుత్వ వ్యయం 48.21 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది, ఇది స్థూల దేశీయోత్పత్తి లో 19.4%.ఈ భాగాలలో ఏదైనా తగ్గుదల సమిష్టి డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది.మెరుగుపరచడానికి చర్యలు ఒక దేశం కేంద్రబ్యాంకు నియంత్రణలో ఉన్న ద్రవ్యవిధానం, రుణ వ్యయాలు, పెట్టుబడి, వినియోగదారుల ఖర్చులను ప్రభావితం చేయడం ద్వారా మొత్తం డిమాండ్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు అమెరికాలోని ఫెడరల్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచేందుకు వారి బెంచ్‌మార్క్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ గతంలో ప్రతికూల వడ్డీ రేట్లతో ప్రయోగాలు చేశాయి. ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను ప్రత్యక్షంగా ప్రభావితం చేయడానికి ప్రభుత్వాలు ఆర్థిక విధానాన్ని ఉపయోగించవచ్చు.చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్, 2021 అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్లు వంటి పెద్ద-స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మొత్తం డిమాండ్‌ను పెంచే లక్ష్యంతో ఆర్థిక ఉద్దీపన ప్రకటించాయి. కోవిడ్ మహమ్మారి సమయంలో అమెరికా నిరుద్యోగ బీమా ప్రయోజనాలు, అలాగే స్పెయిన్, ఫిన్లాండ్ వంటి దేశాలలో యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్ (యుబిఐ) చర్చలు ఇందుకు ఉదాహరణలు. ఇటీవల, చైనా భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మొత్తం డిమాండ్‌ను పెంచడానికి మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవడానికి ఒక ఉదాహరణ.

## బుద్ధగయపై ఎందుకీ రాద్ధాంతం?

బౌద్ధ సాంప్రదాయంలో బుద్ధ గయకు విశిష్టమైన స్థానమున్నది. ప్రపంచాన్ని ఆయుధాలతో కాకుండా ఆశయాలతో సమత, మమత, కరుణలతో జయించిన మతం బౌద్ధం. అటువంటి మహెూన్నత మతానికి బుద్ధ గయ తో విడదీయరాని బంధమున్నది. గౌతమ బుద్ధుడు సత్యాన్వేషణ కోసం తిరిగి తిరిగి ఈ నేలన చేరి తన మార్గాన్ని కనుగొన్నది ఇక్కడే. ఇది అందరికీ తెలిసిందే. సామ్రాట్ అశోకుడు తాను బౌద్ధాన్ని స్వీకరించిన తర్వాత బౌద్ధం విస్తరించిన నేలలో అనేక చోట్లలో తన స్థూపాలను నిర్మించాడు. అందులో బుద్ధుడు జన్మించిన లుంబిని మొదలుకొని మహాపరి నిర్వాణం పొందిన కుషినారా (నేటి కుషి నగర్) వరకు 84 వేల స్థూపాలను స్థూపాలను నిర్మించినట్టు శిలా శాసనం ద్వారా తెలుస్తున్నది.నిజానికి బౌద్ధం మరొకసారి ప్రపంచమంతా విస్తరిస్తున్నదంటే ఈ స్థూపాల ఆధారమే ప్రధానం. ఒకవేళ అశోకుడు ఆ రోజు స్థూపాల నిర్మాణం జరిపి ఉండకపోతే బౌద్ధాన్ని కట్టుకథలని తేల్చి వేసేవారు. అటువంటి స్థూపాలు, శిలా శాసనాలలో భాగమే బుద్ధ గయ స్థూపం. అందుకే కట్టుకథ కాదు. కల్పితం కాదు. బుద్ధ గయ గౌతమ బుద్ధుడు నిరంజన నది ఒడ్డున ఉన్న బోధి వృక్షం కింద ఎన్నో రోజులు దీర్ఘ చింతనలో ఉండి, తాను అన్వేషిస్తున్నసత్యాన్ని కనుగొన్నట్టు మనకు చరిత్ర ఆధారాలున్నాయి. అప్పటి వరకు అక్కడ ఎటువంటి మతాలు, దేవుళ్లు ఉన్నట్టు ఎటువంటి పురాతత్వ, చారిత్రక ఆధారాలు లేవు. అంటే బుద్ధ గయ బౌద్ధుల ఆరాధన స్థలం.ఇందులో ఎటువంటి వివాదం లేదు. అయితే బుద్ధ గయ ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా గొప్ప దర్శనీయ స్థలం. ఏటా కొన్ని లక్షల మంది బుద్ధ గయను సందర్శిస్తుంటారు. అయితే ఈ రోజు బుద్ధ గయ మరొక సారి చర్చలోకి వచ్చింది. గత రెండు నెలలకు పైగా బౌద్ధ సంఘాలు, బౌద్ధ బిక్కులు బుద్ధ గయ బౌద్ధులదే అంటూ, ఇది ఇతరుల పాలనలలో అంటే ఇతరుల జోక్యంతో కొనసాగకూడదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. బుద్ధ గయ అంటే మొత్తం పట్టణం కాదు. బుద్ధ గయలో ఉన్న మహాబోధి బౌద్ధాలయం ఇతరుల అజమాయిషిలో ఉండకూడదని ఆ సంఘాలు వాదిస్తున్నాయి.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం, 06 ఏప్రిల్ 2025



# చెన్నై హ్యాట్రిక్ ఓటమి..



## ● 25 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం

ఐపిఎల్ 2025 లో భాగంగా చిదంబరం స్టేడియంలో జరిగిన 17వ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టును ఢిల్లీ క్యాపిటల్స్ 25 పరుగుల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. అనంతరం 184 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 158 పరుగులకే ఆలౌట్ అయింది. ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోర్ చేయడంలో కే.ఎల్. రాహుల్ కీలక పాత్ర పోషించాడు. ఓపెనర్ జేక్ ఫ్రేసర్ డకౌట్ అయినప్పటికీ, రాహుల్ 51 బంతుల్లో 77 పరుగులు (6 ఫోర్లు, 3 సెక్సులు) చేసి స్కోర్ వేగం పెంచాడు. రాహుల్‌కు అభిషేక్ పొరేల్ 20 బంతుల్లో 33 పరుగులు జోడించాడు. అక్షర్ పటేల్ (21), సమీర్ రిజ్వి (15), ట్రిస్టాన్ స్టబ్స్ (24) పరుగులతో జట్టు టోటల్ స్కోర్‌ను ఇంకొంత ముందుకు తీసుకెళ్లారు. ఢిల్లీ క్యాపిటల్ బ్యాట్స్‌మెన్‌ను కట్టడి చేయడంలో చెన్నై బౌలర్లలో ఖలీల్ అహ్మెద్ (2/25) మినహా ఎవ్వరూ పెద్దగా రాణించలేదు. ముఖేష్ చౌదరి ఒక్క వికెట్ కూడా తీయకుండా 50 పరుగులు సమర్పించుకున్నాడు. రవీంద్ర జడేజా, నూర్ అహ్మెద్, మతీష పతిరానా చెరో వికెట్ తీశారు. 184 పరుగుల విజయ లక్ష్యంతో క్రీజులోకి వచ్చిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఆరంభంలోనే చతికిలబడింది. 2 ఓవర్లు కూడా పూర్తి అవకుండానే ముఖేష్ కుమార్ బౌలింగ్‌లో రచిన్ రవీంద్ర 3 పరుగులకే ఔట్ అయ్యాడు. ఆ తరువాతి ఓవర్‌లో 3 బంతులకే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో రుతురాజ్ గైక్వాడ్ కూడా 5 పరుగుల స్వల్ప వ్యక్తిగత స్కోర్ వద్దే వికెట్ కోల్పోయాడు. అలా 20 పరుగులకే చెన్నై జట్టు 2 కీలకమైన వికెట్స్ కోల్పోయింది. విప్రాజ్ నిగమ్ బౌలింగ్‌లో 5.3 ఓవర్ల వద్ద ఓపెనర్ డెవోన్ కాన్వే (14 బంతుల్లో 13 పరుగులు) కూడా ఔట్ అయ్యాడు. కాన్వే హిట్ ఇచ్చిన బంతిని అక్షర్ పటేల్ ఎక్స్‌ట్రా కవర్‌లో సింపుల్ క్యాచ్ పట్టాడు. జట్టు స్కోర్ 41 ఉండగానే చెన్నై జట్టు 3 వికెట్లు లాస్ అయింది. శివం దూబే (18), రవీంద్ర జడేజా (2) పరుగులకే ఔట్ అయినప్పటికీ విజయ్ శంకర్ 54 బంతుల్లో 69 పరుగులు చేసి నాటౌట్‌గా తుది వరకు పోరాడాడు. 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన తరువాత మహేంద్ర సింగ్ ధోనీ క్రీజులోకి వచ్చాడు. అప్పటికి చెన్నై గెలవడానికి 56 బంతుల్లో 110 పరుగులు చేయాల్సి ఉంది. 26 బంతుల్లో 30 పరుగులు చేసిన ధోనీ కూడా నాటౌట్‌గానే మిగిలాడు. నిర్ణీత 20 ఓవర్లలో 158 పరుగులే చేయడంతో చెన్నై జట్టు ఢిల్లీ చేతిలో 25 పరుగుల తేడాతో ఓడిపోయింది. విజయ్ శంకర్ పోరాటం వృధా అయింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో విప్రాజ్ నిగమ్ (2/27) తో రాణించాడు. మిచెల్ స్టార్క్, ముకేష్ కుమార్, కుల్దీప్ యాదవ్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ 3 మ్యాచ్‌లు ఓడిపోయి ఐపిఎల్ 2015 పాయింట్స్ పట్టికలో 8వ స్థానంలో ఉంది. ఆడిన 3 మ్యాచ్‌ల్లో అన్నీ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 6 పాయింట్స్‌తో నెంబర్. 1 ర్యాంక్‌లో ఉంది. ఈ మ్యాచ్‌కు ధోనీ తల్లిదండ్రులు పాన్ సింగ్, దేవికా దేవి, భార్య సాక్షి, కూతురు జివా అటెండ్ అయ్యారు. దీంతో ధోనీ రిటైర్ అవుతున్నారా అనే ఊహాగానాలు కూడా వినిపించాయి. ఈ పరిస్థితుల్లో విజయ్ శంకర్, శివమ్ దూబే ఆచితూచి ఆడే ప్రయత్నం చేశారు. కానీ దూబే(18)ను విప్రజ్ నిగమ్ క్యాచ్ ఔట్ చేసి సీఎస్‌కేను కోలుకోలేని దెబ్బతీసాడు. రవీంద్ర జడేజా(2)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయడంతో సీఎస్‌కే 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. తక్కువ స్కోర్లకే టాప్-5 బ్యాటర్లు పెవిలియన్ చేరడం ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది.ఆ తర్వాత ధోనీతో కలిసి విజయ్ శంకర్ నిదానంగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలోనే విజయ్ శంకర్ 43 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవర్లు అయిపోతున్నా.. ఈ ఇద్దరూ భారీ షాట్లు ఆడకుండా జిడ్డు బ్యాటింగ్‌తో సీఎస్‌కే అభిమానులను విసిగించారు. పిచ్ కూడా నెమ్మదిగా మారడంతో బ్యాటింగ్ చాలా కష్టమైంది. తొలి 18 బంతుల్లో ధోనీ ఒక్క బౌండరీ కూడా కొట్టలేదు. తాను ఎదుర్కొన్న 19వ బంతిని ధోనీ సిక్సర్ బాదాడు. గెలుపు కోసం కాకుండా రన్ రేట్ మెరుగుపరుచుకోవాలనే ఉద్దేశంతో ధోనీ-శంకర్ బ్యాటింగ్ చేసినట్లు అనిపించింది. చివరి ఓవర్‌లో హిట్టింగ్ చేసిన ఈ ఇద్దరూ పరుగుల వ్యత్యాసాన్ని తగ్గించారు. ఈ మ్యాచ్‌లో అత్యంత విలువైన ఆటగాడిగా కేఎల్ రాహుల్ నిలిచాడు. బ్యాటింగ్‌కు కష్టంగా ఉన్న వికెట్‌పై కేఎల్ రాహుల్(51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77)అద్భుత హాఫ్ సెంచరీతో రాణించాడు. చివరి వరకు క్రీజులో ఉండి జట్టుకు మంచి లక్ష్యాన్ని అందించాడు. కేఎల్ రాహుల్ బ్యాటింగ్ కారణంగా ఈ పిచ్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ అదనంగా 25 పరుగులు చేసింది. ఇది ఢిల్లీ క్యాపిటల్స్ విజయాన్ని సులువు చేసింది. ఈ మ్యాచ్‌లో విప్రజ్ నిగమ్ అన్‌సంగ్ హీరోగా నిలిచాడు. నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసిన విప్రజ్ నిగమ్ రెండు కీలక వికెట్లు తీయడంతో పాటు 27 పరుగులే ఇచ్చాడు. పవర్ ప్లేలోనే డెవాన్ కాన్వే(13)ను ఔట్ చేసిన విప్రజ్ నిగమ్.. అనంతరం డేంజరస్ శివమ్ దూబే(18) పెవిలియన్ చేర్చాడు. ఈ రెండు వికెట్లతో చెన్నై సూపర్ కింగ్స్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఖలీల్ అహ్మద్ వేసిన తొలి ఓవర్‌లోనే జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్(0) డకౌటయ్యాడు. క్రీజులోకి వచ్చిన అభిషేక్ పోరెల్‌తో కలిసి మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ చెలరేగాడు. ముఖ్యంగా అభిషేక్ పోరెల్ చూడ చక్కటి షాట్లతో ఆకట్టుకున్నాడు. ఈ ఇద్దరూ దూకుడుగా ఆడటంతో పవర్ ప్లేలో ఢిల్లీ వికెట్ నష్టానికి 51 పరుగులు చేసింది.అయితే నిలకడగా ఆడుతున్న ఈ జోడీని జడేజా విడదీసాడు. అభిషేక్ పోరెల్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. బ్యాటింగ్‌కు వచ్చిన అక్షర్ పటేల్ వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. అయితే అతన్ని నూర్ అహ్మద్ క్లీన్ బౌల్డ్ చేశాడు. సమీర్ రిజ్వీతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన రాహుల్ 33 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 56 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని ఖలీల్ అహ్మద్ విడదీసాడు. చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ భారీ షాట్లు ఆడాడు. మతీష పతీరణ వేసిన ఆఖరి ఓవర్‌లో కేఎల్ రాహుల్, అషుతోష్ శర్మ ఔటైనా.. ఢిల్లీకి మంచి లక్ష్యమే దక్కింది.

# తిలక్‌ను వెనక్కి పిలిచినదెవరు?



లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తిలక్ వర్మ తన పేలవమైన బ్యాటింగ్ కారణంగా 19వ ఓవర్‌లోనే రిటైర్డ్ అవుట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. ఒక్కో పరుగు చేయడానికి కూడా అతను చాలా ఇబ్బంది పడ్డాడు. బౌండరీలు బాది మ్యాచ్ గెలిపించే అతని ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దీంతో ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. అతని స్థానంలో మిచెల్ సాంట్నర్ బ్యాటింగ్‌కు దిగాడు. కానీ దాని వల్ల కూడా ఫలితం లేకపోయింది. చివరికి ముంబై ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. మ్యాచ్ అనంతరం పలువురు క్రికెట్ నిపుణులు ఇది సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు. అయితే, కెప్టెన్ హార్దిక్ పాండ్యా చెప్పాడా లేక హెడ్ కోచ్ మహేల జయవర్ధనే ఆదేశించాడా, తిలక్‌ను రిటైర్డ్ అవుట్ చేసింది ఎవరు అనే ప్రశ్న ఇప్పుడు అందరి మదిలో మెదులుతోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో ఓటమి తర్వాత ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ స్వయంగా తిలక్ వర్మను రిటైర్డ్ అవుట్ చేసి వెనక్కి పిలవాలనే నిర్ణయం తనదేనని వెల్లడించాడు. ఇది ఒక వ్యూహంలో భాగంగానే చేశానని ఆయన తెలిపాడు. మ్యాచ్ పరిస్థితిని బట్టి ఫుట్‌బాల్‌లో మాదిరిగా తిలక్ వర్మను వెనక్కి పిలిచానని ఆయన చెప్పాడు. ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మేనేజర్ చివరి నిమిషంలో తన సబ్‌స్టిట్యూట్ ఆటగాడిని మైదానంలోకి దించుతాడు. అదేవిధంగా క్రికెట్‌లో కూడా ఒక కొత్త ప్రయోగం చేయాలని ప్రయత్నించానని, అది చాలా ఆసక్తికరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు. వాస్తవానికి, ముంబై చివరి 2 ఓవర్లలో 29 పరుగులు చేయాల్సి ఉంది. అయితే నిలకడగా పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్న తిలక్ వర్మ ఈ ఓవర్‌లో కూడా బౌండరీ కొట్టలేకపోవడంతో ఐదో బంతి తర్వాత అతన్ని రిటైర్డ్ అవుట్ చేయాలని నిర్ణయించారు. అతను 23 బంతుల్లో కేవలం 25 పరుగులు మాత్రమే చేసి మైదానం వీడాల్సి వచ్చింది. ఈ విధంగా అతను ఐపీఎల్ చరిత్రలో రిటైర్డ్ అవుట్ అయిన రెండవ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతని కంటే ముందు 2022లో రవిచంద్రన్ అశ్విన్ రాజస్థాన్ తరపున ఆడుతూ లక్నోతో జరిగిన మ్యాచ్‌లోనే రిటైర్డ్ అవుట్ అయ్యాడు. తిలక్‌ను రిటైర్డ్ అవుట్ చేసినప్పుడు మొదట హార్దిక్ పాండ్యాపైనే ప్రశ్నలు తలెత్తాయి. సాధారణంగా క్రికెట్‌లో ఇలాంటి పెద్ద నిర్ణయాలు కెప్టెనే తీసుకుంటాడు. తిలక్‌ను బయటకు పంపిన సమయం, అతని స్థానంలో సాంట్నర్‌ను పంపడంపై నిపుణులు సందేహాలు వ్యక్తం చేశారు. అంతకుముందు గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా కూడా నెమ్మదిగా ఆడాడని వారు గుర్తు చేశారు. అతను 17 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అప్పుడు అలాంటి నిర్ణయం తీసుకోలేదని వారు ప్రశ్నించారు. ఒకవేళ తిలక్‌ను బయటకు పంపాలనుకుంటే 2-3 ఓవర్ల ముందే ఈ చర్య తీసుకోవాల్సిందని వారు అభిప్రాయపడ్డారు.

# పంత్, బౌలర్ దిగ్వేష్ సింగ్‌కు బీసీసీఐ షాక్



ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 12 పరుగుల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ విజయం సాధించింది. శుక్రవారం రాత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో చివరి వరకు ఉత్కంఠగా సాగింది. ముంబై ఇండియన్స్ పై నెగ్గిన తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ తో పాటు యువ స్పిన్నర్ దిగ్వేష్ సింగ్ కు బీసీసీఐ జరిమానా విధించింది. ఈ ప్లేయర్లు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు వేర్వేరు కారణాలతో జరిమానా విధించింది. ఐపీఎల్ 2025లో భాగంగా ఏప్రిల్ 4న జరిగిన 16వ మ్యాచ్‌లో లక్నో జట్టు స్లో ఓవర్ రేటు కారణంగా కెప్టెన్ పంత్ కు రూ. 12 లక్షల జరిమానా విధించారు. ఇది ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి లోని ఆర్టికల్ 2.22 ప్రకారం ఈ సీజన్‌లో లక్నో టీమ్ చేసిన తొలి తప్పిదం. నిబంధనల ప్రకారం జట్లు తమ నిర్ణీత ఓవర్లను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుంది. ముంబైతో మ్యాచ్ లో ఫీల్డ్ సెట్టింగ్ కు అధిక టైమ్ తీసుకోవడం, బౌలింగ్ మార్పులతో టైం పట్టడంతో.. నిర్ణీత టైం లోగా ఓవర్ల కోటాను లక్నో టీమ్ పూర్తి చేయలేదు. దాంతో జట్టు కెప్టెన్‌గా పంత్ దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. స్లో ఓవర్ రేటు కారణంగా జరిమానా విధించారు. “శుక్రవారం రాత్రి లక్నోలోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో లక్నో జట్టు స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. ఆ కారణంగా లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ కు జరిమానా విధించినట్లు” ఐపీఎల్ నిర్వాహకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్న బౌలర్లలో 23 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ దిగ్వేష్ సింగ్ ఒకడు. అతడి మ్యాచ్ ఫీజులో ఏకంగా 50 శాతం జరిమానా విధించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం లెవల్ 1 తప్పిదం కారణంగా మ్యాచ్ ఫీజులో సగం కోత విధించినట్లు ప్రకటన విడుదల చేశారు. వికెట్ తీసిన తర్వాత అనుచిత భాషను ఉపయోగించడం, అనుచితంగా ప్రవర్తించడం లాంటివి చేయడం ఈ సీజన్‌లో అతని రెండవ తప్పిందం. ఏప్రిల్ 1న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన %దూ+% మ్యాచ్‌లో ఇప్పటికే ఒక డీమెరిట్ పాయింట్ దిగ్వేష్ సింగ్ కోల్పోయాడు. యువ బౌలర్ దిగ్వేష్ మొత్తం 3 డీమెరిట్ పాయింట్లతో ఉన్నాడు. ఐపీఎల్ డిసిప్లీనరీ ప్రోటోకాల్ ప్రకారం, లెవల్ 1 ఉల్లంఘనలు మ్యాచ్ రిఫరీ అధికార పరిధిలోకి వస్తాయి. వారు తీసుకున్నదే తుది నిర్ణయం ,ఆటగాళు, జట్టు అందుకు కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. లక్నో టీమ్ జిగ్వేష్ ను మెగా వేలంలో రూ.30 లక్షలకు తీసుకుంది. ఇదివరకే పంజాబ్ తో మ్యాచ్ లో నోట్ బుక్ సెలబ్రేషన్ తో రూ.1.87 లక్షలు జరిమానాకు గురయ్యాడు. ముంబైతో మ్యాచ్ లోనూ మరోసారి అతిగా సెలబ్రేట్ చేసుకుని ఈసారి రూ.3.75 లక్షల జరిమానాకు గురయ్యాడు. ఓవరాల్‌గా నాలుగు మ్యాచ్ లకే రూ.5.62 లక్షలు జరిమానా కట్టాడు.మ్యాచ్ తరువాత ఆటగాళ్లు తమకు నచ్చిన రీతిలో సెలబ్రేట్ చేసుకోవచ్చు. కానీ మ్యాచ్ మధ్యలో వికెట్లు తీసిన సందర్భాలలో, ఏదైనా ఇతరత్రా సందర్భంలో అవతలి జట్టు ఆటగాళ్లతో దురుసుగా ప్రవర్తిస్తూ ఐపీఎల్ నియమావళి ఉల్లంఘించినట్లు గుర్తిస్తే మాత్రం జరిమానాతో పాటు మెరిట్ పాయింట్లు కోల్పోతారు. ఇవి మరింత పెరిగితే మ్యాచ్ ల నుంచి నిషేధం పడిన సందర్భాలు ఉన్నాయి. పలువురు ఆటగాళ్లతో పాటు కెప్టెన్లు కొన్ని మ్యాచ్ లలో నిషేధం ఎదుర్కొన్నార. ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్లు మిచెల్ మార్ష్, ఐడెన్ మార్క్రమ్ హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆపై బౌలింగ్ లోనూ సమష్టిగా రాణించడంతో పటిష్ట ముంబైని కట్టడి చేయగలిగారు. దిగ్వేష్ సింగ్, శార్దూల్ ఠాకూర్, అవేష్ ఖాన్ కీలక సమయాల్లో రాణించి వికెట్లు తీయడంతో ముంబై నుంచి విజయాన్ని లక్నో లాగేసుకుంది.


# కేఎ రాహుల్ ఖాతాలో అరుదైన ఘనత



ఢిల్లీ తరపున ఓపెనింగ్ బ్యాటర్‌లో కేఎల్ రాహుల్ బరిలోకి దిగి ప్రత్యేక జాబితాలో చోటు సంపాదించాడు. కేఎల్ రాహుల్ ఇప్పుడు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రత్యేక క్లబ్‌లోకి ప్రవేశించాడు.ఐపీఎల్ చరిత్రలో ఓపెనింగ్ బ్యాటర్‌గా 100 మ్యాచ్‌లు ఆడిన 13వ బ్యాటర్‌గా కేఎల్ రాహుల్ నిలిచాడు. కేఎల్ రాహుల్ కంటే ముందు ఓపెనింగ్ బ్యాటర్లుగా 100 మ్యాచ్‌లు ఆడిన బ్యాటర్లు 12 మంది మాత్రమే ఉన్నారు. కానీ ఇప్పుడు కేఎల్ రాహుల్ సీఎస్కేపై ఓపెనింగ్ బ్యాటర్‌గా ఆడటం ద్వారా ప్రత్యేక జాబితాలో తన స్థానాన్ని సంపాదించుకున్నాడు. అయితే ఐపీఎల్‌లో ఓపెనింగ్ బ్యాటర్‌గా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా శిఖర్ ధావన్ నిలిచాడు. శిఖర్ ధావన్ తన కెరీర్‌లో 202 మ్యాచ్‌లు ఆడాడు. దీని తర్వాత రెండో నంబర్‌లో డేవిడ్ వార్నర్ ఉన్నాడు. డేవిడ్ వార్నర్ 163 మ్యాచ్‌లు ఆడగా.. అజింక్య రహానే 127 మ్యాచ్‌లతో మూడో స్థానంలో ఉన్నాడు. గౌతమ్ గంభీర్ 123 మ్యాచ్‌లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. క్రిస్ గేల్ 123 మ్యాచ్ లతో జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు.ఐపీఎల్ 2025లో కేఎల్ రాహుల్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తొలి మ్యాచ్ ఆడాడు. కానీ ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ 4వ స్థానంలో బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. కేఎల్ రాహుల్ 5 బంతుల్లో 15 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ జీషన్ అన్సారీ చేతిలో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఢిల్లీకి ముందు కేఎల్ రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడేవాడు. కేఎల్ రాహుల్ 2022 నుంచి 2024 వరకు లక్నోకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. అయితే ఈ సీజన్ లో కేఎల్ రాహుల్ ఢిల్లీ తరపున ఆటగాడిగా పాల్గొంటున్నాడు.

# డగౌట్ నుండి ముంబై టీమ్‌కు రోహిత్ సూచనలు

డగౌట్ లో ఉండి, ఎప్పటికప్పుడు మ్యాచ్ ను అంచనా వేస్తూ, ముంబై టీమ్‌కు రోహిత్ సూచనఈ సీజన్ లో పూరన్ భీకర ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటివరకు 75, 70, 44 పరుగులతో ఆరెంజ్ క్యాప్‌ను కూడా తన సొంతం చేసుకున్నాడు. ఇక ముంబైతోనూ సూపర్ టచ్ లో కన్పించిన పూరన్ ను స్లో బౌన్సర్ తో హార్దిక్ బోల్తా కొట్టించాడు. అతనికి అలా బౌలింగ్ చేయాలని రోహితే సూచించినట్లు కామెంటేటర్ సబా కరీం తెలిపాడు. పూరన్ వికెట్ పడిన తర్వాత ఉద్వేగంతో రోహిత్ ప్రవర్తించిన విధానంపై కరీం మాట్లాడాడు. ఇక ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ మ్యాచ్ లో ముంబై 12 పరుగులతో ఓడిపోయింది. ఇక మ్యాచ్ లో రోహిత్ ఇన్వాల్వ్ మెంట్ పై నెటిజన్లు ప్రశంసిస్తూ పోస్టులు పెడుతున్నారు. గాయాలతో ఇబ్బంది పడుతున్న స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, రోహిత్ త్వరలోనే జట్టులోకి వస్తారని హార్దిక్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇక ఈ టోర్నీలో మూడు మ్యాచ్ లు ఆడిన రోహిత్ 21 పరుగులే చేశాడు. తొలి మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ పై డకౌట్, ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్ పై 8 రన్స్, ఆర్సీబీపై 13 పరుగులు చేశాడు. మొత్తం 3 మ్యాచ్ ల్లో 21 పరుగులతో విఫలమయ్యాడు. గత జనవరిలో ఆస్ట్రేలియాపై ఐదో టెస్టులో గాయపడిన జస్ ప్రీత్ బుమ్రా ఇంకా కోలుకోలేదు. తనెప్పుడు అందుబాటులోకి వచ్చే దానిపై స్పష్టత లేదు. ఇక ఈ సీజన్ లో ముంబై తడబడుతోంది. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లాడిన ముంబై.. కేవలం ఒక్కదానిలోనే విజయం సాధించింది. మూడింటిలో మూడు మ్యాచ్ ల్లో పరాజయం పాలైంది.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం





# వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు షేర్ చేసిన నేషనల్ క్రష్

అందాల ముద్దుగుమ్మ రష్మిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. గీతా గోవిందం సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకొని, వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో ఈ అమ్మడుకు విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్ మారిపోయింది. కానీ రీసెంట్?గా విడుదలైన సికిందర్ మూవీ ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మ కెరీర్?కు కాస్త బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇక కాస్త ఫ్రీ టైమ్ దొరకడంతో ఈ ముద్దుగుమ్మ వెకేషన్ కు వెళ్లి ఏంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ఇక నేడు ఈ బ్యూటీ పుట్టిన రోజు కావడంతో పలువురు సెలబ్రిటీలు ఈ ముద్దుగుమ్మకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.




# కూలీ వర్సెస్ వార్-2

- ఆ రెండు బిగ్ సినిమాలకు మధ్య తీవ్ర పోటీ
- ఆగస్టులో రజనీ, ఎన్టీఆర్ సినిమాలు రిలీజ్

తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 14న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. అయితే ఇదే రోజున బాలీవుడ్ నుంచి మరో అగ్ర సినిమా రాబోతుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ హీరోలుగా నటిస్తున్న చిత్రం వార్ 2. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు. అయితే ఈ మూవీ కూడా ఆగష్టు 14నే విడుదల కాబోతుంది. రెండు పాన్ ఇండియా సినిమాలు అలాగే భారీ అంచనాలు కూడా ఈ రెండు సినిమాలకు ఉండడంతో బాక్సాఫీస్ వద్ద క్లాష్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కూలీ గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుండగా.. వార్ 2 దేశభక్తి నేపథ్యంలో రాబోతుంది.



# పృథ్వీరాజ్ సుకుమార్‌కు షాక్

- నోటీసులు జారీచేసిన ఆదాయపు పన్ను శాఖ

ఎల్ 2 ఎంపురాన్ సినిమా పై వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సీనియర్ హీరో మోహన్ లాల్ ఈ కాంట్రావర్సీపై క్షమాపణలు చెప్పారు. అలాగే నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ తల్లి మల్లికా సుకుమారన్ సైతం ఈ విషయంపై రియాక్ట్ అయ్యారు. తాజాగా పృథ్వీరాజ్ కు ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేసింది. మూడు చిత్రాలలో నటుడి పారితోషికం గురించి సమాచారం కోరుతూ ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపించినట్లు తెలుస్తోంది. కడువ, జనగణమన, గోల్డ్ చిత్రాల పారితోషికానికి సంబంధించిన సమాచారం అందించాలని ఆ నోటీసులు పేర్కొంది. ఈ చిత్రాలకు నటుడు ఎటువంటి పారితోషికం తీసుకోలేదు. అయితే సహ నిర్మాతగా దాదాపు 40 కోట్లు సంపాదించాడని సమాచారం. ఈ పేరుతో వచ్చిన డబ్బుపై ఆదాయపు పన్ను శాఖ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఇది సహజమైన ప్రక్రియ అని ఆదాయపు పన్ను శాఖ వివరించింది. గత నెల 29న పృథ్వీరాజ్ కు ఇమెయిల్ ద్వారా నోటీసు అందింది. ఈ నెల 29వ తేదీలోపు నోటీసుకు వివరణ ఇవ్వాలని వారికి తెలిపింది. ఇదిలా ఉండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త గోకులం గోపాలన్ చెన్నై కార్యాలయం, నీలంకర నివాసంపై ఈడీ నిన్న దాడులు నిర్వహించింది. అలాగే కేరళ, తమిళనాడులోని ఐదు ప్రదేశాలలో ఈ తనిఖీలు జరిగాయి. 14 గంటలపాటు ఈ తనిఖీలు జరిగాయని.. అర్ధరాత్రి పూర్తైనట్లు తెలుస్తోంది. నిన్న కోజికోడ్‌లో ఉన్న గోపాలన్‌ను సాయంత్రం చెన్నైకి పిలిపించి, అర్ధరాత్రి వరకు ప్రశ్నించారు. విచారణ అనంతరం పత్రాలు, రూ. 1.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను వివరంగా పరిశీలించి, మళ్లీ ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# ఎన్టీఆర్ అంటే నాకు ఎంతో ఇష్టం : హృతిక్‌రోషన్

యంగ్ రెబల్ స్టార్ ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులో తారక్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా తర్వాత తారక్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్నారు. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ తోపాటు బీటౌన్ హీరో హృతిక్ రోషన్ సైతం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో తారక్ రా ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ మూవీ అప్డేట్స్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ గురించి బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న హృతిక్ రోషన్ వార్ 2 సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ మూవీ ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతుందని మరోసారి స్పష్టం చేశారు. అలాగే తారక్ గురించి మాట్లాడుతూ.. "నాకు ఇష్టమైన సహనటుడు ఎన్టీఆర్. అతడు గొప్ప నటుడు. మంచి టీమ్ మేట్. మా సినిమా అద్భుతంగా వచ్చింది. ఒకపాట మినహా వార్ 2 సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఆగస్ట్ 14న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న" అని అన్నారు. దీంతో అక్కడున్నవారంత ఫుల్ ఖుషీ అయ్యారు. గతంలో స్పై థ్రిల్లర్ యాక్షన్ డ్రామాగా వచ్చిన వార్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. ఇందులో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా నటించారు. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు. అదే వార్ 2. ఇందులో హృతిక్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.



# సింహానికి పాస్‌పోర్టు ఇచ్చిన రాజమౌళి

గత కొన్నిరోజులుగా షూటింగ్‌తో బిజీగా ఉన్న సూపర్ స్టార్ మహేశ్ బాబు తాజాగా ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కి వెళ్లాడు. రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని తిరిగిఇవ్వడంతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చాడు ప్రిన్స్. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రంలో ప్రియంకా చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని లాక్కొని ఎటు వెళ్లకుండా చేసినట్లు ఒక వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ వీడియో కూడా అప్పుడు పాపులర్‌గా మారింది. అయితే ఆ వీడియోకు తాజాగా కౌంటర్ ఇచ్చాడు మహేశ్ బాబు. నా పాస్‌పోర్ట్ నాకు వచ్చినట్లు ఒక వీడియోను విడుదల చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పిన ఎన్టీఆర్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ తాజాగా 'మ్యాడ్ స్క్వేర్' మూవీ సక్సెస్ మీట్ కు గెస్ట్ గా హాజరైన విషయం తెలిసిందే. ఈవెంట్‌లో ఎన్టీఆర్ చాలా హుషారుగా మాట్లాడారు. దేవర హిట్ చేసినందుకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. దేవర మూవీని మీ భుజాలపై మోసి, ఆదరించినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. మీకోసం నేను ఎప్పటికీ కష్టపడతాను అని అన్నారు. అలానే తన అప్ కమింగ్ చిత్రాలపై క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఇన్ని రోజులు ఎన్టీఆర్ లైనప్‌కి సంబంధించి అభిమానులలో అనేక డౌట్స్ ఉండగా, ఇప్పుడు వాటిపై ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. మ్యాడ్ స్క్వేర్ మూవీ టీమ్ అందరి గురించి తొలుత మాట్లాడిన తారక్.. ఆ తర్వాత సెక్యూరిటీ రీజన్స్ వల్ల దేవర మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు అవ్వగా.. ఆ తర్వాత విజయోత్సవ వేడుక జరపాలన్నా కూడా కుదరలేదు అని అన్నారు. ఇక దేవర సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. దేవర సీక్వెల్ క్యాన్సిల్ అయిందని అప్పట్లో టాక్ వచ్చింది. కాని కచ్చితంగా సీక్వెల్ ఉంటుందని తారక్ తెలిపారు. దేవర-2 లేదని అనుకున్న వారందరికీ చెబుతున్నా.. కచ్చితంగా సీక్వెల్ ఉంటుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ మూవీ చేయాల్సి ఉన్న నేపథ్యంలో దేవర 2కి కాస్త గ్యాప్ ఇచ్చామని అన్నారు. అంటే కొరటాల శివతో దేవర-2, ప్రశాంత్ నీల్ తో ఒక సినిమా.. మొత్తం రెండు చేస్తున్నట్లు క్లారిటీ ఇచ్చారు. అలానే నాగవంశీ నిర్మాతగా తాను ఓ సినిమా చేయనున్నానని వెల్లడించారు తారక్. ఆ ప్రాజెక్ట్ స్టార్ట్ అయిన దేన ఫ్యాన్స్ ను హ్యాండిల్ చేసే పూర్తి బాధ్యత తనకు అప్పగించబోతున్నట్లు చెప్పుకొచ్చారు ఎన్టీఆర్. ఇక పొగడాలి అన్నా, తిట్టాలన్నా కూడా వంశీనే దానికి ఇన్‌చార్జ్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జైలర్ ఫేమ్ నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్ లో ఎన్టీఆర్ ఓ సినిమా చేస్తారని అప్పట్లో ప్రచారం జరగగా, ఆ మూవీని నాగవంశీ నిర్మించనున్నారని తెలుస్తుంది. కామెడీ చేయడం కష్టం కాబట్టి అదుర్స్ చేయడం లేదని నవ్వుతూ అన్నారు. ఇక అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2 అనే చిత్రాన్ని హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్నాడు జూనియర్. ఇలా పలు సినిమాలతో రానున్న రోజులలో ఫుల్ ఎంటర్‌టైన్ అందించనున్నాడు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656